THE ANDHRA PATRIKA, MADRAS.

సకలార్థ సహకార సంఘములు
నిర్మాణము, నిర్వహణము ఏట్లు?
రచయిత: శ్రీ నరసింహదేవర సత్యనారాయణ
వెల 5/- రూపాయలు:
కలయుచోటు: ఆలమూరు లో-ఆఫరేటివు యూనియన్,
ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రపత్రిక

త్వరలో... ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
శ్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింప బడుచున్నది

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 141 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 22-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

జులై ఆఖరున దేశంలో 15 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ

'కాశ్మీర్ సమస్యపై అజ్జాం పాషా మధ్యవర్తిత్వ వార్త అసత్యం'

తాను ఏవిధమైన ప్రయత్నం చేయడం లేదని అరబ్‌లీగ్ కార్యదర్శి స్పష్టీకరణ

కైరో, ఆగస్టు 20: కాశ్మీర్ వివాదంలో ఇండియా-పాకిస్తాన్‌లకు మధ్య మధ్యవర్తిత్వం నెరపాలని తాను ఎట్టి ప్రయత్నంగాని చేసివుండలేదని అరబ్‌లీగు కార్యదర్శి అజ్జాం పాషా ఈ వేళ యిక్కడి విలేకరు లకు చెప్పారు. కాశ్మీర్ సమస్యపరిష్కారానికి అజ్జాం పాషా పూనుకోవాలని న్యూయార్కులో ఈ మధ్య పాలస్తీనా ప్రతినిధి ఒక ప్రకటన చేశారు. కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి అరబ్ ప్రతినిధివర్గాన్ని ఒకదానిని ఇండియా-పాకిస్తాన్‌లకు పంపడం విషయమై అరబ్ దేశాల రాజధానులలో సంప్రతింపులు జరుగుతున్నాయన్ని, ఈ ప్రతినిధి వర్గంలో ఒక అరబ్‌లీగు ఉద్యోగి కూడా చేర్చవచ్చునని, తాజిష్టన్ పత్రిక ఆదివారం నిన్నటిరోజున ప్రకటించింది. ఆదివారపత్రిక ప్రకటించిన వార్తలో యింకా ఈ క్రింది విషయాలు కూడా ఉన్నాయి.—ఇరాన్, సిరియా దేశాలకు కూడా ఈ యత్నాలు ఈ కాశ్మీర్ వివాదపు పురస్కరించుకొని చాలా ఆందోళన పడుతున్నాయి. పిరంకా ఈ సమస్యను తీర్చినంత త్వరగా పరిష్కరించడం అవసరమని అభిప్రాయ పడుతున్నారు." అయితే ఈ వార్త అధికారిత్వ ఇంతవరకు ధ్రువపడలేదు. పైగా తెలిసినంతలో ఇది కేవలం విదేశాధారమనే అర్థం అవుతున్నది.

ఈజిప్టులోని భారతీయ రాయబారి ఆఫర్ ఆర్మీకి ఇలా చెప్పారు: "ఈ సమస్య కేవలం ఇండియా అరబ్ దేశాల రాజధానులన్నీ తిరిగివచ్చారు; కాని ఏ అరబ్ ప్రభుత్వంగాని ఈ కాశ్మీర్ వ్యవహారం బాదగ్గర ఎత్తలేదు; అంతేకాదు అధికారికత్వంగాని అధికార రీత్యాగాని ఈ విషయమై నాకు ఎవ్వరూ ఎలాంటి ప్రతిపాదనలు చెయ్యలేదు. అజ్జాంపాషాను కూడా ఇటీవల అనేక పర్యాయాలు కలుసుకున్నాను. కాని మా ఇద్దరి మధ్య ఈ మధ్యవర్తిత్వ ప్రస్తావన ఎన్నడూ రాలేదు.

ఇండియా పాకిస్తాన్ ఈ ఉభయ దేశాల శ్రేయస్సును అభిలషించేవాడు కాకపోతే ఈ కాశ్మీరుసమస్య పారస్పర్యంగా పరిష్కారం కావాలని ఆయన బాంధిస్తున్నాడు; ఇంతకు మించి ఆయన ఎట్టి ప్రతిపాదన చేసివుండలేదు." అని భారతీయ రాయబారి స్పష్టంచేశాడు. పాకిస్తాన్ రాయబారికూడా ఇదే ధోరణిలో మాట్లాడాడు. తనకు తెలిసినంతలో కాశ్మీర్ సమస్యమీద అరబ్‌లీగు ఎన్నడూ చర్చించలేదనీ, అజ్జాంపాషా మధ్యవర్తిత్వ ప్రతిపాదన మాటకూడా నిజం కాదనీ ఆయన అన్నాడు. అరబ్‌లీగు కార్యదర్శి అజ్జాంపాషా ఈ పదూతులను పురస్కరించుకొని నే దీనిగురించి ఒక ప్రకటన చేశాడు.:—

"నిజానికి ఇండియాకు పాకిస్తానుకు మచ్చిక ఈ తగాదాలో ప్రాచ్య దేశాలే మధ్యవర్తిత్వం వహించడం ఉచితమని నేను అభిప్రాయ పడుతున్నప్పటికీ, అట్టి ప్రతిపాదన ఏదీ నేను చేసివుండలేదు.

అరబ్‌లీగులో ఏ ఏ దేశంగాని, ఇండియా పాకిస్తాన్లుగాని ఈ వివాదాలలో మధ్యవర్తిత్వం వహించవలసిందని అర్థించనూలేదు.

ఇండియా-పాకిస్తానులు ఉభయులూ అరబ్ దేశాలకు మిత్రులు. కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో చేతనైనంతవరకు తోడ్పడాలని నేను కోరుకున్నాను. కాని ఆ తోడ్పడడం ఎలాగో మాకు తోచడంలేదు.

పాకిస్తాన్ మీద దురాక్రమణకు దిగాలనే ఉద్దేశ్యం ఇండియాకు ఎన్నడూ లేదని మా దృఢవిశ్వాసం. ప్రాచ్యదేశాల పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఇండియా పాకిస్తాన్ సంబంధాలు త్వరలోనే చక్కబడి మైత్రీ సామరస్యాలు తిరిగి నెలకొనగలవని ఆశిస్తున్నాను

ఇండియాయెడ అరబ్‌రాజ్యాల గౌరవం

న్యూఢిల్లీ, ఆగస్టు 20: "భారతదేశం పొందుకొన్న లక్ష్యాలయెడ, గాంధీజీ నెహ్రూలయెడ ఈజిప్టు ప్రజలకు అపారమైన గౌరవాదరాలున్నాయి. ఈ భక్తి గౌరవాలలో ఈజిప్టు ప్రజలలో అధికసంఖ్యాకులు కాశ్మీర్ విషయంలో సంపూర్ణ తాటస్థ్యం వహిస్తున్నారు." అని అరబ్ లీగు కార్యదర్శి అజ్జాంపాషా కిందటివారంలో భారతీయ రాయబారితో చెప్పినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది.

కిందటి వారంలో భారతీయ రాయబారి ఆలెగ్జాండ్రియాకు వెళ్లినప్పుడు అజ్జాంపాషా ఈ భావాన్ని వెలిబుచ్చాడట. ఇదే అభిప్రాయాన్ని లెబనాన్ అధ్యక్షుడు, లెబనాన్ విదేశాంగ మంత్రి, జోర్డాన్ విదేశాంగ మంత్రి, సిరియా ప్రధానికూడా వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఇరానిలో కూడా భారతదేశం అంటే ఇంతటి గౌరవాదరాలూ ఉన్నాయి. అరబ్ రాజ్యాలు పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయం చేయడానికి విముఖ్యం చాయని జోర్డాన్ రాజప్రతినిధివుండగా ఒక సదస్సు బయలుదేరింది; అబ్దుల్లా ఆ సదస్సులో విన్నప్పుడు ఇదంతా ఏదో పిచ్చివాని క్రీడాపరంగా కన్పిస్తున్నదని అభివర్ణించాడు.

దిటిన్యూల విడుదల

మదరాసు, ఆగస్టు 20: తూర్పు గోదావరి జిల్లా దిటిన్యూ డా॥ వెలికాని రామారావు, కృష్ణాజిల్లా దిటిన్యూ గుర్రం సుబ్బరాంగార్లను విడుదల చేయాలని ప్రభుత్వం వారు ఉత్తర్వు చేశారు.

పార్లమెంటులో ఆహార డిప్యూటీమంత్రి ప్రకటన

గత ఏడు మాసాలలో 40 లక్షల టన్నులకు గాను 27 లక్షల టన్నులు మాత్రమే ధాన్య సేకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21: మొన్న జులై 28 వ తేదీ నాటికి దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల వద్దా చేర్చి 15,20,400 టన్నుల ధాన్యం నిలవవున్నదనీ, జులై ఆఖరు వరకూ విదేశాలనుంచి 26 లక్షల 30 వేలటన్నుల ధాన్యం దిగుమతి అయిందనీ కేంద్ర ఆహారశాఖ డిప్యూటిమంత్రి తిరుమలరావుగారు నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంఇస్తూ చెప్పారు. 1951, జనవరి 1 మొదలు జులై 28 వ తేదీవరకూ రాష్ట్రప్రభుత్వాలు 40 లక్షల 30 వేల 90 టన్నుల ధాన్యం సేకరించవలసివుండగా, 27,31,812టన్నుల సేకరణమాత్రమే జరిగిందన్నారు

శ్రీ ఆర్. గా. విద్యాసాగర్ ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రాష్ట్రాలలో ధాన్యాల నిల్వల వైపాన్ని పార్లమెంటుకు తెలియ చెప్పారు.

జులై మాసాంతం వాటికి విదేశాల నుంచి సుమారు 2608 లక్షల టన్నుల ఆహారధాన్యాలు బట్వాడా అయినవన్నాయి. దీనంబరు అంతానికి మరో 27 లక్షల టన్నులు దిగుమతి అయ్యే పాడకాశం కన్పిస్తున్నది.

ఈసంవత్సరం మేలో రష్యాతో కాంట్రాక్టు, జర్మనీతో ఒక కాంట్రాక్టు వ్రాసుకున్నాం. రష్యా లక్ష మెట్రిక్ టన్నుల గోధుమలను మనకు అమ్ముగుంది. బర్మాదగ్గర 3 లక్షల 40 వేల టన్నులబియ్యం కొనడానికి అంగీకరించాం.

రాజస్థానం, సౌరాష్ట్రం, బొంబాయి, పంజాబు, అజ్మీర్, వ. పాటియాలా యూనియన్, హిమాచలప్రదేశ్, వింధ్యప్రదేశ్, మధ్యభారత్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, ప. బెంగాలులో మిడతల తిండాలదాడులు జరిగిన 3 నెలలు గాను ఎక్కువ అయినట్లు డిప్యూటీ ఆహార మంత్రి మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ దేశంలో 856 బిగరాలలో దేశవింగ పద్ధతి అమలు జరుగుతున్నదని ఆయన అన్నారు.

1951 లో 4080090 టన్నుల ఆహారధాన్యం సంగ్రహింప బడాలని ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని ప్రకటించివుంది. అయితే ఇంతవరకు 2731812 టన్నుల ఆహార ధాన్యాలు సంగ్రహింపబడినట్లు శ్రీ తిరుమలరావు పార్లమెంటులో వివరించారు.

పాకిస్థాన్ జనపనార, బియ్యం సరఫరా

ఒప్పందం ప్రకారం జరగడం లేదని మెహతాబ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20: పాకిస్థాన్-భారతదేశ వాణిజ్య ఒప్పందమును అనుసరించి పాకిస్థాన్ భారతదేశానికి ఆహారధాన్యాలు, జనపనార సప్లయి చేయ లేదని పార్లమెంటులో నేడు వాణిజ్యశాఖమంత్రి శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు ప్రకటించారు.

"జూన్ అంతంలోపుగా పాకిస్థాను 10 లక్షల బేళ్ల జనపనార మనకు సప్లయి చేయాల్సివుండెను. కాని 5,35,168 బేళ్లుమాత్రమే సప్లయి చేసింది. జూలైమాసంలో పాకిస్థాను 1,75,470 బేళ్ల జనపనార మాత్రమే ఎగుమతి చేసింది. 1951 సం॥ జూలై 1 1952 సం॥ జూన్ 30 మధ్యకాలంలో అదనంగా 25 లక్షల బేళ్ల జనపనారను సప్లయి చేయడానికికూడ పాకిస్థాను ఒప్పుకుంది. మూడవక్షేత్రి మించిన కారణాలవల్ల సప్లయి ఆలస్యమవుతున్నదని పాకిస్థాన్ తెలిపింది. 1951 సం॥ము జూన్ అంతంలోపుగా మా పాకిస్థానునుండి 40 వేల టన్నుల బియ్యము గోధుమలు మనకు పరిధరాశాలనివుండెను. కాని 1951 సం॥ జూలై అంతంవరకు 19,000 టన్నులు మాత్రమే వారు ఎగుమతి చేశారు. ఉభయుల సమ్మతిని డెలివరీకాలము పెట్టేందుకు 30 రోజు పొడిగించబడింది అని శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు చెప్పారు.

కాంగ్రెస్ పై నెహ్రూ నాయకత్వం

హరికృష్ణమెహతాబ్ అభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20: కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రి హరికృష్ణ మెహతాబ్ గారు నేడొక ప్రకటనలో ఇలా అన్నారు: "కాంగ్రెసు పద్ధతులలో మార్పు అవసరమైయున్నది. అదికనక నెహ్రూ గారి నాయకత్వాన జరగకపోతే పట్టయితే అవసరమైన మార్పు తీసుకుంటుంటే కాని వస్తుంది. ప్రస్తుతం ప్రజలతో ఎక్కువ సంబంధం గలవాడూ, దేశీయ సమస్యలను ముఖాముఖిగా గ్రహించిన వాడు నెహ్రూయే.

నెహ్రూ పలాయ మేరకు కాంగ్రెసు పడిపడానికి నిలుపదలచినంటే దాని కార్యవర్గం ఎన్నికలలో నెహ్రూ ఆమోదం చాలా అవసరం.

ఇంకొకరి పలాయ తాను పాటించడం తన ప్రతిష్ఠకు భంగకరమని కాంగ్రెసు అధ్యక్షుడు తలపడం తగదు. పైపెచ్చు, పంజాబులోకాల్లా ముఖ్యప్రజలు బడిగలవారి పలాయ తీసుకోవడం తన విధిగానూ, తన స్వధర్మంగానూ ఆయన గ్రహించాలి.

కాంగ్రెసు కార్యవర్గం నుండి, కేంద్ర ఎన్నికల సంఘంనుండి పండిట్ నెహ్రూ రాజీనామా యివ్వటం దేశాన్ని కాస్త కాంగ్రెసు కోటలవాటికి తీసుకొని వెళ్లినట్లయి దని మెహతాబ్ అన్నారు. 'గోడ ఎక్కాడ' అనే పుస్తకాన్ని కాస్త కాంగ్రెసుకు కొన్నికోటాల దుండు మెహతాబ్ ప్రకటించారు. ఎన్నికల విషయంలో నెహ్రూకు సంపూర్ణాధికారం ఉండాలని, కామరాజ్ పద్ధతి సంపూర్ణంగా మారవలెనని అందులో ఆయన సూచించి యున్నారు.

"నెహ్రూ రాజీనామాను అంగీకరించి తిప్పిరిగామంగా ఏర్పాటే పరిస్థితులను ఎదుర్కోవాలని కొందరి అభిప్రాయం. కాని అట్టిచర్య జరపటంవల్ల కాంగ్రెసు సంస్థ తన బలాన్ని కోల్పోవటమే కాక రాబోయే ఎన్నికలలో కూడ అపజయం పొందగలదని నా దృఢవిశ్వాసం. అందువల్ల యీ విధానాన్ని సవరించడానికి కాంగ్రెసు వాదులు కాని, దేశంలోని ప్రజలు కాని అంగీకరించలేరు" అని మెహతాబ్ అన్నారు.

కేసాంగు తటస్థ ప్రాంతంలో తుపాకి కాల్పులు

టోకియో, ఆగస్టు 21: కేసాంగు సంధానాలలో పాల్గొంటున్న సమితి ప్రతినిధి వర్గవాయకుడు వైస్ అడ్మిరల్ జాయ్ తోకియోలోని ప్రధాన కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ నామ్‌ఇర్‌కు ఒక సందేశం పంపాడు. కేసాంగు ప్రాంతంలో జరిగిన తుపాకి కాల్పుల సంఘటన పరిశోధించగా కమ్యూనిస్టుల ఆరోపణలు నిరాధారమైనవని ఋజువు అయినట్లు అడ్మిరల్ జాయ్ తన సందేశంలో తెలియపరిచాడు.

ఆ సందేశంలో, ఈక్రింది విధంగా ఉన్నట్లు సమితి కేంద్ర కార్యాలయం ప్రకటించింది:— "ఆగస్టు 19వ మీదు రాసిన సందేశం చేరినది. తుపాకి కాల్పుల సంఘటన పరిశోధన పూర్తయైన తరువాత వివరంగా సమాధానం పంపడం జరుగుతుంది. కాని, ప్రాథమిక పరిశోధన ఫలితంగా మీ ఆరోపణలు పరిహాయవని కనబడు ఋజువుఅయినది."

కేసాంగ్ తిలస్థ ప్రాంతంలో జరిగిన తుపాకి కాల్పుల సంఘటనకు సమితి వెంటనే సంతృప్తికరమైన సంజాయిషీ చెప్పాలని జనరల్ నామ్‌ఇర్ నిన్న కోరాడు. ఆ తుపాకికాల్పుల ఫలితంగా కమ్యూనిస్టు ప్లాటూన్ కమాండర్ యాంగ్-చింగ్ హీనియాంగు హతుడైనాడు. మరొక పైనికునికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

వెనుకబడిన దేశాలలో విదేశీయ పెట్టుబడులు

దేశీయ పెట్టుబడులతో సమాన ప్రతిపత్తి అసంభవమని భారత ప్రతినిధి వాదన

జనీవా, ఆగస్టు 20: "విదేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించే విషయం ఇవ్వకపడినదేశాలు, వాటిని దేశంలోని పెట్టుబడులతో సమానంగా పరిగణించాలనే సిద్ధాంతాన్ని ఇండియా అంగీకరించదు. దానిని అంగీకరించి పట్టయితే వెనుకపడిన దేశాలు కార్యతంగా వెనుకపడే ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది" అని భారత ప్రతినిధి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రకటించారు

విదేశాలనుండి పెట్టుబడులు ఆకర్షించడానికి వెనుకపడినదేశాలు అనుసరించవలసిన పద్ధతులు వివరిస్తూ ఆర్థిక ఉపసంఘం ప్రతిపాదించిన తీర్మానంపై సమితి ఆర్థిక కాంక్షిత సుండరి చర్చలు జరుగుతున్నది. ఆ చర్చలలో పాల్గొంటూ కృష్ణమాచారిగారు పైవిధముగా చెప్పారు.

వెనుకపడినదేశాలు విదేశాల పెట్టుబడులపట్ల ఎట్టి వివక్షత చూపకూడదని అమెరికా ప్రతినిధి ఇనిడోర్ బ్యూటిన్ చెప్పారు.

విదేశీయసంస్థలు వెనుకపడిన దేశాలలో పెట్టుబడులు పెట్టే సందర్భాలలో అదేశాలలోని వారికే వియమించి మూతన పద్ధతులలో వారికి శిక్షణ ఇవ్వాలంటూ పాకిస్థాన్ ప్రతినిధి సర్దార్ బహదూర్ ఖాన్ ఒక సవరణ తీర్మానం ప్రతిపాదించారు. దానిని భారతప్రతినిధి బలపరిచారు. విదేశీయ సంస్థలు దేశాంక వ్యవహారాలలోకాని, ప్రభుత్వ విధానాలలో కాని జోక్యం చేసుకోకుండా చేయడానికి తగిన కట్టుబాట్లు చేసుకునే కూర్చు వెనుకపడిన దేశాలకు ఉండాలని కూడా పాకిస్థాన్ ప్రతినిధి సూచించారు.

శ్రీకృష్ణమాచారి తన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: "విదేశీయులు కార్యరంగా వెనుకపడిన దేశాలలో ఉండడానికి అవకాశం కల్పించకూడదు. ఈపరిస్థితులు దృష్ట్యా తిమిషేషం కాపాడుకోవడానికి వెనుకబడిన దేశాలు కొన్ని నిర్బంధాలు విధించవలసిన అవసరత ఉన్నది. అంతేకాక దేశంలోని పెట్టుబడులకుగాను కొన్ని పరిశ్రమలను కేటాయించుకోవలసి వస్తుంది కూడా. అందువల్ల తమ ప్రాధాన్యమైన పరిశ్రమలపై వెనుకపడినదేశాలలో పెట్టుబడులు పెట్టడానికి ఇతరదేశాలు సమ్మతించవచ్చునంటూ అమెరికా ప్రతినిధి చేసిన సూచన సమంజసమైనది కాదు"

భారత ప్రతినిధిసూచనలపట్ల కెనడా ప్రతినిధి తన్‌లీసిక్ హర్షం వెలిబుచ్చారు.

ఈఏడాదికి కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఆదాయం అంచనా

758 కోట్లు అని రిజర్వుబ్యాంకు సమీక్ష

బొంబాయి, ఆగస్టు 21: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల (రాజస్థాన్ మినహా) అందనా ఆదాయం ఈ సంవత్సరం (1951-52) 758 కోట్లని, ఖర్చు 786 కోట్లని, లోటే లేదని వృద్ధి 28 కోట్లని రిజర్వు బ్యాంకు దేశం ఆర్థిక స్వరూప సమాహార సమీక్ష చేస్తూ జారీచేసిన ఒక నివేదికలో తెల్లడి చేసింది.

పైవ్యాలతోకూడా కలుపుకుని సర్వ రకాల వ్యవహారాలక్రింద అవుతున్న ఖర్చు 810 కోట్లు. పారిశ్రామిక ప్రయోజనాలకుగాను పెరుగుతున్న ఖర్చు 180 కోట్లు. పెట్టుబడి వ్యవహారాలక్రింద అవుతున్నది 318 కోట్లు.

భారత ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి తీసుకున్న ఋణం నిలుపటి కన్నా 154 కోట్లు పెరిగింది. అంటే ఇప్పుడు 2089 కోట్లుగా వుంది. వృద్ధి ఋణాలు 48 కోట్ల 57 లక్షలు పెరిగాయి. అంటే ఇప్పుడు అవి 2562 కోట్లుగా వున్నాయి భారతప్రభుత్వం మొత్తం చేసిన స్థిరఋణం 1488 కోట్లు.

1950 ఇండియాకు కష్టం సంవత్సరంగా పరిణమించింది. కొరియా యుద్ధంలో ద్రవ్యోల్బణ శక్తులకు ప్రోత్సాహం లభించింది. పైపెట్టి కోత్పాతాలు ఆర్థిక ఆహార సమస్యను క్లిష్టతరం చేసాయి. ఇండియా పాకిస్థాన్‌లమధ్య వర్తకం స్థగించింది. ప్రత్తి, జనపనార మొదలైన ముడి పదార్థాలు కరువైపోయినాయి. ఈ విధంగా 1950 తన ప్రతాపాన్ని చవిగించింది.

పారిశ్రామిక వస్తూత్పత్తి 1949 స్థాయిలోనే దాదాపుగా వుంటూ వస్తున్నది. కార్మికులతో సంబంధాలు నిరాటంకాన్నా ఈయడు బాగుపడ్డాయి. అయితే బొంబాయి బట్టలమిల్లుల పని వారల సమ్మె తూలంగా అప్పుడు బట్టలధరలు కొద్దిగా పెరిగాయి. 1951 మార్చినాటికి అన్ని వస్తువులధరలు పెరిగి శేఖర స్థానాన్ని అందుకున్నాయి.

పూనా సమీపంలో విమాన ప్రమాదం: 11 మంది మరణం

బొంబాయి, ఆగస్టు 21: భారత విమాన దళానికి చెందిన ఒక విమానము గతరాత్రి పూనా సమీపమున కూలి దానిలోవున్న 11 మంది మరణించారని యిక్కడికి నేడు వార్త వచ్చింది. వివరాలింకా తెలియలేదు. మరణించిన వారిలో ఆగురు భారత విమాన దళానికి చెందిన అధికారులని తెలుస్తున్నది. గతరాత్రి 8-45కు ఈ ప్రమాదం పూనా విమానాశ్రయానికి రెండుమైళ్ల దూరంలో జరిగింది. ఈ ప్రమాదానికి కారణమేమో యింకా తెలియలేదు.

భారతప్రభుత్వ ఋణం

న్యూఢిల్లీ, ఆగస్టు 21: భారతప్రభుత్వం నిన్న చేసిన ఋణంలో మొత్తం 50 కోట 80 లక్షల రూపాయలు వసూలైనవి.

ఇప్పుడు! భోజనమయిన తక్షణమే దంతములను శుభ్రముచేసిన దంతశాస్త్రమునసరించి
కాల్గేట్ డెంటల్ క్రీము దంతక్షయమును పూర్తిగా ఆపును

అంతేగాక దంతశాస్త్ర ప్రమాణములలో తెల్పిన విధముగా, దంతక్షయమును తదితర మార్గముల కంటే ఎక్కువ బాగా నిరోధించును.

గొప్పనైన అమెరికాలోని ఐదు యూనివర్సిటీలలో జరిపిన పరిశోధనల వలన భోజనానంతరము కాల్గేట్ డెంటల్ క్రీమును వాడిన పద్ధతియే దంతక్షయమును మిక్కిలి బాగా ఆపినట్లు తెలియుచున్నది. ఆరోగ్యమును కాపాడుటకు తెలిపినగృహ చికిత్సలన్నింటికంటే ఇదే ఎక్కువ మంది!

ఆపును, రెండు సంవత్సరముల పరిశోధనల వలన కాల్గేట్ ఎక్కువ మందికి ఎక్కువగా దంతక్షయమును ఆపినట్లు తెలియుచున్నది. దంత శాస్త్ర చరిత్రలో ఇది అపూర్వమైన విషయము! తదితర డెంటల్ క్రీము లేవియు ఇట్టి ఫలితములనిచ్చినట్లు రుజువులేదు ఏదంతధావనపై గురించి యీ తత్త్వము గుణములు ప్రచురింత బడియుండలేదు!

COLGATE RIBBON DENTAL CREAM

DC/13

వాడకుండగనే బట్టలను తెల్లగాను ప్రకాశవంతముగాను ఉ[illegible]

B 149 X38 TL

ప్రకటన

మచిలీపట్టణం మునిసిపాలిటీ

డాక్టరు పట్టాభి మునిసిపల్ హైస్కూలు లోని శ్రీ యస్. జగన్నాథరావు, డాక్టర్ వి. ఆకులు బలరావుగార్ల బ్లాకులలో నూతనంగా తయారయిన కొట్లయొక్క యున్నూ, శ్రీ వెదుకువాడ సంకట పరమేశంగారి బ్లాకులోని 68 లగాయితు 72 వరకున్నూ, 74 నుండి 78 వరకున్నూ గల కొట్లయొక్క క్రమ 51 నొక్కసుత్త ది 8-1-1951 నేదీన కృష్ణా డిస్ట్రిక్టు గజెట్ లో, లోగడ ప్రచురింపబడిన పరతుల ననుసరించి కమీషనర్ గారిచే మ్యునిసిపల్ కౌన్సిలు హాలు నందు ది 29-8-1951 నేదీ ఉదయం 8-30 ఘంటల లగాయితు బహిరంగముగా వేలం ప్రారంభింపబడును. అవసరమైనచో సదరు వేలము తిరుపరి దినములయందు కూడా జరుపబడును. సత్త పరతులు దరఖాస్తు పై యివ్వబడును.

మహమ్మద్ బషీర్ అహమద్,
కమీషనరు.

1950 మద్రాసు సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టు అక్టు సెక్షన్ 51 (3) క్రింద నోటీసు

క్రిందు మూలముగ తెలియపరచునదేమనగా, దిగువ షెడ్యూలులో వివరించిన స్థిరాస్తులు ట్రస్టీలబోర్డు వారిచే 26-6-51 నేదీన జరిగిన మీటింగులో ఆమోదపరిచి ఆమోదించబడినవి. సదరు స్కీము ఆమోదించబడిన విధముగ అక్టు యొక్క 51 (1) సెక్షన్ ప్రకారము గవర్నమెంటువారికి పంపబడనైనది.

షెడ్యూలు

పిరియా పాడ్డులు!
ఉత్తరం: పిట్టుకొండు
తూర్పు: కార్పొరేషు స్ట్రీటుకొండు
దక్షిణం: జాయప్పకొండు
పడమర: వెంకటాచలమందలివిధి

మద్రాసు సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టీలబోర్డువారి తరఫున ప్రకటింపబడినది.

మద్రాసు, సి. రాఘవరెడ్డి,
6-8-51. ఛైర్మన్,
మద్రాసు సిటీ ఇంప్రూవుమెంటు ట్రస్టు

అమృత ప్రాస

జ్వరమేహములు, మేహపొడలు, తలనీడ, తర్మశ్యాతలు, మందగ్నియు, కీళ్ల నొప్పులు, కడుపు నొప్పులు, కాళ్ల చేతులు మంటలు, తిమ్మిరెక్కలు మొదలగువని హరించి, రక్తమును శుద్ధిపరచి, వృద్ధిగావించును 10 తు దవ్వాకు. 3/3/-.

వైద్య మూలికల సుప్రసిద్ధాగారం
ఇండియన్ మెడిసిన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(ఆంధ్ర మూలికల కర్మ)

కావలెను

అనేక రకముల గొప్ప తరగతి కార్డిక్ సేకరిత్వ్యాపారస్థులకు ఆర్డరు పంపబడుటకు కావలెను. దరఖాస్తుదారులు అర్హత గలవారై యుండవలెను. కాంపిజ్ఞకు తగిన జీతము అవసరము. National Calendar Mfg. Co., Howrah.

వింకోలా

జబ్బు, గిన్నెడీ, పాండువు, ప్రమం, తరువాత, పుష్టి లోపమవడమును అత్యధిక మనోక్రమయుడును, శీఘ్రంగా కోలుకొనుటకు వింకోలా దివ్యమైనది.

ALL AT Concession Rates
Alarm Time Piece
4" Dial 20/-
Superior 22/-
Each Gtd 5 years,
REAL SWISS WATCHES
Gtd. 5 Years

Prices for both are the same
3 J Chrome Rs.29 8 Rolled gold Rs 32/
7 J Chrome Rs 35/ Rolled gold Rs 38/-
15 J Nickel case Rs 42/- Superior Rs 45
15 J Rolled gold Rs 46/ Superior Rs 49/-
4 J Chrome Rs 16/12 Superior Rs 19/
Centre Second Rs 20/- Superior Rs 22/-
For Rolled gold Case Rs 2/- extra.
Suitable for both Gents & Ladys
4 J Chrome Rs 19/- Superior Rs 22 8
4 J. Rolled gold Rs 25/ Best Rs 28/-
Two watches Postage free
YOUNG INDIA WATCH CO.
POST BOX No 6.44 CALCUTTA 7.

గంటల పంచాంగం

శుభ శకం | శ్రీవర నామ సంవత్సరం
1951 శకం ఆగస్టు 22 బుధవారం
బహుళ పక్షి రా 1-40 అస్త్ర సా 5-18
నక్షత్రం వ 1-5 ల 2-43 కు.

బహుళ పక్షము ఆగస్టు 29 గురువారం సూర్యోదయ పంచమి రా 2-59ది సా 6-57నక్షత్రం లేదు.



ఆంధ్రపత్రిక

ఒడబరచిన మొదటిరాయి కథనం,
ఈ ప్రియము తన కుటుంబపు గల అ
కొడుకుకు కమిటీయందలి బలాయుధము
పరమపవిత్రతమం రెండ్ (పరిశోధనము)

శుభ శకం | శ్రీవర నామ సంవత్సరం
బుధ వారం

బ్రిటన్ - ఈజిప్టు సంబంధాలు

పర్షియా విషయంలో మూడిరే, ఈజిప్టు విషయంలో కూడా బ్రిటిష్ ప్రభుత్వం చేళ, కాల పరిస్థితులకు అనుగుణంగా తన విధానాన్ని మార్చుకోలేక పోతున్నది. దాదాపు పదిహేనేళ్లక్రితం జరిగిన ఒడంబడికలను వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా సవరించడం అవసరమని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది. కాని ఆవసరణలు ఈజిప్టు, పర్షియా జాతీయాశయాలను తృప్తిపరచకలిగినవిగా ఉండాలని బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించలేకుండాఉంది. ఈజిప్టు, పర్షియాలను తక్కువగామాడటం, ఇకసాధ్యంగాదని బ్రిటన్ ఇప్పటికైనా గ్రహించి ఉండాల్సింది.

ఈజిప్టు, పర్షియాల జాతీయాభిమతమునకులనుగుణంగా కాకపోతే పెనుకటి ఒడంబడికలను అసలు సవరించడవలసిన అవసరమే లేదు. సూత్రప్రాయంగా పూర్వపు ఒడంబడికలను సవరించడానికి సమ్మతించినంతమాత్రాన, ఇందుకు సంబంధించిన సమస్యలు పరిష్కారంకావు. ఇప్పుడు అటు ఈజిప్టులోనూ, ఇటు పర్షియాలోనూ బ్రిటిష్‌స్థితి "ముందు నుయ్యి, వెనక గొయ్యి" అన్నట్లేఉంది. పర్షియాలో నూనె పరిశ్రమను స్థానికప్రభుత్వానికి అప్పగించి, దేశంనుంచి వైదొలగితే బ్రిటనుకు ఒక్క బొట్టునూనెకూడా వస్తయికాకపోవచ్చు. అలాగే ఈజిప్టునుంచి సేనలను ఉపసంహరించుకొని, సుడాన్‌ను కైరో ప్రభుత్వానికి అప్పగింతపెడితే మిగిలిన బ్రిటిష్‌సామ్రాజ్యం అంతరించి పోతుంది. రష్యాతో యుద్ధంవస్తే ప్రాచ్య దేశాలకూ, పాశ్చాత్యదేశాలకూ భూమార్గాన రాకపోకల సంబంధాలు పూర్తిగా విచ్ఛిన్నమైపోతాయి.

కాబట్టి బ్రిటన్ అటు ఈజిప్టునుంచీ, ఇటు పర్షియా నుంచీ వైదొలగడానికి ఇష్టపడ్డంలేదు. అయితే ఈ రెండు దేశాల్లోనూ రోజు రోజుకూ బ్రిటిషు ప్రతికూల భావం ప్రబలమవుతూ ఉంటంవల్ల ఇష్టం ఉన్నా లేకపోయినా, ఇవాళ గాకపోతే రేపైనా బ్రిటన్ ఆ దేశాలనుండి వైదొలక్కతప్పదు.

ఈ పరిస్థితిని బ్రిటిషుప్రభుత్వం ఈ శతాబ్దారంభంనుంచీ అనుసరిస్తున్న విధానమే కారణం. అరబ్ లీగును ఏర్పాటుచేసి, అరబ్ జాతీయతత్వాన్ని ప్రోత్సహించుతూ బ్రిటన్ తన సామ్రాజ్యాన్ని సంరక్షించుకొంటూ వచ్చింది. మధ్య, సమీప, ప్రాచ్యంలో మరొక దేశానికి స్థావరంలభించకుండా మూడాలని బ్రిటిషుప్రభుత్వం ఈ విధానాన్ని అనుసరించింది. ఇప్పుడు తనకే స్థానం లేకుండా పోతున్నది.

1937 వ సంవత్సరంలో జరిగిన ఒడంబడికను ఈజిప్టు త్రోసిరాజంటే బ్రిటన్ చేయకల్గిందేమీ లేదు. మధ్యప్రాచ్యంలో బ్రిటన్‌కు సమ్మిళిత బాటుగా ఉంటున్న జోర్డాన్ రాజు అబ్దుల్లా హత్యతో బ్రిటిషు ప్రభుత్వస్థితి ఆప్రాంతంలో అధ్వాన్నమైంది. ఇస్రాయిల్ ప్రభుత్వం అమెరికా అదుపు ఆజ్ఞల్లో ఉంటుందేగాని బ్రిటిషుప్రభుత్వానికి సహాయకారిగా ఉండదు. ఈ వందరాష్ట్రాలన్నీ గ్రహించే పర్షియా ఈజిప్టులు పెనుకటి ఒడంబడికలను రద్దుచేయడానికి తీర్మానించుకొన్నవి.

బ్రిటిషు విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ ఈ పరిస్థితిని నివారించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. బ్రిటన్-ఈజిప్టు సంప్రతింపుల అధ్యాయం ముగింపుకు రాకుండా మూడాలని ఈజిప్టు ప్రధానమంత్రికీ, విదేశాంగ మంత్రికీ ప్రత్యేక విజ్ఞప్తులుచేశారు. కాని 1937 ఒడంబడికను త్రోసిరాజనడం భాయాకు అని ఈజిప్టు విదేశాంగమంత్రి స్పష్టంగా ప్రకటించారు. సూయజ్ కాలువ తగాదాపై భద్రతామండలిలో ఈజిప్టు ప్రతినిధి బ్రిటన్ విధానాన్ని విమర్శించిన ధోరణి మాత్రం బ్రిటన్-ఈజిప్టులమధ్య వైమనస్యత ఏర్పడ్డంసాధ్యమా అనే అనిపిస్తుంది.

బ్రిటన్ ఎప్పటికైనా ఈజిప్టునుండీ, సూయజ్ కాలువ ప్రాంతంనుండీ తన సేనలను ఉపసంహరించుకోకతప్పదు. అది జరిగినతరువాత ఈజిప్టు సూడాన్‌ను అక్రమించుకోవడం తథ్యం. బ్రిటన్ ఈనాడే ఐచ్ఛికంగా ఇలాంటి మార్పులకు సమ్మతింపలేదు. ఈజిప్టు విషయంలో బ్రిటిషు ప్రభుత్వ విధానం మొదట్నుంచీ ఇలాగే ఉంది. కాబట్టే లార్డ్ ఆలెన్బీ "ఎదురుపడ్డానికి కొన్ని హక్కులను వదులుకోవడం తప్పనిసరి అయినప్పుడు, అవసరం అయినప్పుడు, ఆ హక్కులను ఐచ్ఛికంగా, వెంటనే, ఏలాంటి ప్రతిఫలాన్నీ కోరకుండా ఇచ్చివేయడం మంచిది" అని బ్రిటిషు ప్రభుత్వాన్ని హెచ్చరించాల్సి వచ్చింది. పర్షియా, ఈజిప్టుల విషయంలో బ్రిటిషుప్రభుత్వం ఇప్పటికైనా ఈ హెచ్చరికను గౌరవించి వ్యవహరిస్తే పరిస్థితులు దక్కబడగలవు.

పరిస్థితులు పూర్తిగా స్వాధీనంతప్పకముందే బ్రిటన్, పర్షియా, ఈజిప్టులతో అన్ని వివాదాలకూ గౌరవప్రదమైన సమాధానాన్ని కుదుర్చుకోగలదనే నమ్మకం కలగడంలేదు. మధ్యప్రాచ్య రక్షణకు ఒక ప్రత్యేక వ్యూహాన్ని తయారుచేయడంలో నిమగ్నమైయున్న బ్రిటన్ ఈ సమస్యలను వాస్తవదృష్టితో పరిశీలించగలదా? పర్షియాకు సమ్మతమైనవిధంగా బ్రిటన్ ఇంకేమీ చేయలేదని రిచర్డ్ స్టోక్స్ స్పష్టంచేశాడు. వాటిని తిరస్కరిస్తూ పర్షియా ఎదురు ప్రతిపాదనలు చేసింది. ఈ సంఘటన లేతిరిగ ఈజిప్టులో జరక్కుండా బ్రిటన్ జాగ్రత్త పడ్డం అవసరం.

భూకంపం

మిడ్నపూరు, ఆగస్టు 20: నేటి రాత్రి 8-19 కు ఇక్కడ భూమి ఉరుమునంటి శబ్దంతో దాదాపు అరనిమిషంపాటు కంపించింది. భూకంపం తీవ్రమైంది కాదు. నష్టం కలిగినట్లు తెలియలేదు.

కాలక్షేపం

ఎన్నికలు పనిమీద్దున్నయ్. కిందటి ఎన్నికల్లో వ్రాయడం తదితరం వచ్చిన ప్రతివాడికీ వోటుహక్కుంది. వచ్చే ఎన్నికల్లో అట్లాగాదు.

కారదాచట్టం ఆడవాళ్లకీ, మగవాళ్లకీ కూడా వివాహ వయస్సు నిర్ణయించినట్లు,

మనవాళ్లు మెంటు వోటు వయస్సు నిర్ణయిస్తూ శాసనం చేసింది అశాసనం ప్రకారం దాదాపు పదిహేడుకోట్ల మంది వోటర్లు తయారైనారు.

తల్లుకుంటే పిల్లవందరు కూడా వచ్చే ఎన్నికల్లో వోటిచేసే వారికి వోటు ఇవ్వకుండా, కామే వోటిచేయాయ్చు. లేకపోతే తమకే కలుగుతవచ్చు. అప్పుడు ఒకరు గెలవడం, ఒకరు ఓడిపోవటం అంటూ ఉండదు.

భలే కాలయ ప్రతిబంధక ఏర్పడుతుంది! ప్రజ్ఞుడు దేవుడు తిరిగివాల్సిందే. దీన్ని పరిష్కరించడానికి.

ప్రస్తుతం మనకు అంత ప్రమాదం లేదు. అందరూ అందల మెక్కేవాళ్లే అయి, మోసేవాళ్లు లేకపోవడం అనేది మనకలలోనూ ఇప్పట్లో జరగదు.

కాబట్టే అన్ని పార్టీలవారూ వచ్చే ఎన్నికల్లో వోటి చేయడానికి అభ్యర్థులు కావాలని ప్రకటనలు చేస్తున్నారు.

ఒక్క కాంగ్రెస్‌మాత్రం దరఖాస్తులను కోరడంలేదు. రాష్ట్ర, కేంద్ర శాసనసభల్లోని దాదాపు వాలుగు వేల స్థానాలకూ కాంగ్రెస్ తరఫున అభ్యర్థులను నిలబెడతామని కార్యదర్శి కళా వెంకట్రావుగారిచేత ఒక ప్రకటన చేయించి తీరుతుంది.

వచ్చేఎన్నికల్లో గెలవడానికి ప్రజాపార్టీకి ఎక్కువ అవకాశాలున్నాయని ఆ పార్టీ నాయకులు ఎంతగట్టిగా చెప్పినా "కాంగ్రెస్ టికెట్" కావాలనేవాళ్ళే చాలామంది ఉంటారు.

'కైరాగి టికెట్' కోసం జిల్లాల ప్రయాణం చేయడం ఎంత కష్టంగా ఉంటే, ఈ రోజుల్లో కాంగ్రెస్ టికెట్ సంపాదించడం కూడా అంత కష్టంగానూ ఉంటుంది.

టికెట్ సంపాయించితే ఎన్నికల్లో గెలుస్తారు కనుక ధైర్యంమాత్రం కొందూస్యులకు ఉంటూనే ఉంది, ఇప్పటికీ.

అందుకే పుల్లయ్య తుందు కాంగ్రెస్ పార్టీకి తన తరఫున్నూ సంపుకున్నాడు. పార్లమెంటరీ బోర్డు అభ్యర్థులందర్నీ స్వయంగా విచారించి, సమర్థులైనవారికే ఎంచాలని నిశ్చయించింది. పుల్లయ్య సు ఇంటర్ వ్యూకు పిలిచింది.

పార్లమెంటరీబోర్డు: ఏం పుల్లయ్యగారు మీరు కొయిలుకు ఎప్పుడొచ్చారా?

పుల్లయ్య: మీ కాత కొయిల్లో ఉండేగా, మూడానికి మీ కాన్నతో రెండుపార్టు వెళ్లాను. అప్పటికీ వాకు వచ్చేశారే!

పా. బోర్డు: అంటేనా; నీ అంతట నువ్వు స్వరాజ్యం తీసుకురచ్చేందుకు కొయిలుకు పోలేదన్నమాట!

పుల్లయ్య: చిన్నతనంలో స్వరాజ్యం కొయిల్లో ఉందనీ, అక్కడికి పోయేదాన్ని తీసుకురావాలనీ వాకు తెలీలేదు. తీరా వా కొచ్చకంటి పెద్దనీ, రాజకీయాల్లోకి దిగేసరికి స్వరాజ్యం రాసేశచ్చింది. కొయిలుకు పోదామనే ఉద్దేశ్యం ఇప్పుడు వాకు లేదు.

పా. బోర్డు: మరి స్వరాజ్యం తీసుకురావడానికి నువ్వు ఏం చేశావు?

పుల్లయ్య: ఏమన్నా చేద్దామని అనుకుంటూ ఉండగానే స్వరాజ్యం వచ్చింది. కొన్నాళ్లు ఖద్దరువ్యాపారం చేశాను. చాలామందికి ఖద్దరు సప్లయి చేశాను.

పా. బోర్డు: నువ్వు ఎన్నాళ్లనుంచీ ఖద్దరు కట్తున్నావు?

పుల్లయ్య: స్వరాజ్యం వచ్చినతరవాతే మావాళ్లో ఖద్దరు కట్టనివాళ్లే లేకపోయినారు. కొప్పించిన పనుకు చాలా మిగిలిపోయింది. అప్పట్నుంచీ నేనూ, మూఇంట్లోవాళ్లూ, అంతా ఖద్దరే కడుతున్నాం.

పా. బోర్డు: స్వరాజ్యం కావడానికిముందు నువ్వు ఖద్దరు కట్టనేలేదన్నమాట!

పుల్లయ్య: స్వరాజ్యం వచ్చినతరవాతే నేగాదయ్యా ఖద్దరు మహాత్మ్యం తెలిసింది. అప్పట్నుంచీ నేను ఖద్దరే కడుతున్నాను.

పా. బోర్డు: కాసేపటిలకు బర్లాలని ఎందుకు అనుకుంటున్నావు? ఇప్పుడు ఏంచేస్తున్నావు?

పుల్లయ్య: ఏదో వ్యాపారం చేసుకుంటున్నాను. అది అంత బాగా పొగటంలేదు. ఇంకోపని చేయడానికి వ్యవధి ఉంటంలేదు. ఎవరెస్టు మెంబరైతే తప్పకుండేస్తూ వ్యాపారం చూచుకోవచ్చనిపించింది.

పా. బోర్డు: నువ్వు దేనికీ ఏమీ చేయకుండా కాంగ్రెసు టికెట్ కావాలంటే ఎలా వస్తుంది?

పుల్లయ్య: ఇకముందు చేద్దామని గదండీ చెప్తుంట. అయినా ఇదివరకు ఏంచేశామా విచారించడం మొదలు పెడితే మీకపలు అభ్యర్థులు ఎక్కడ దొరుకుతారు?

పా. బోర్డు: అందుకే నువ్వు కాంగ్రెస్‌లో చేరుకున్నావన్న మాట. అయితే కొత్తగా కాంగ్రెస్‌లో వచ్చినవాళ్లని అప్పుడే అభ్యర్థులుగా ఎలా పెడతాం?

పుల్లయ్య: పాతవాళ్ళేమో కాంగ్రెస్‌లోనుంచి పోతుండేరి. కొత్త వాళ్ల నేమో మీరు పెట్టరు. మరిమీకు వాలుకు చేలనుంది అభ్యర్థులు ఎక్కడ దొరుకుతారువ్వాయి?

పా. బోర్డు: నీకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే ఏం చేస్తావు?

పుల్లయ్య: ప్రజా పార్టీలో చేరిపోతాను.

పా. బోర్డు: నిన్ను పెడితే మరి గెలుస్తావా? ఖర్చులు భరించగలవా?

పుల్లయ్య: నా ఖర్చులూ మీరే భరిస్తే ఎన్నికలనాకి పదివేలు ఇచ్చుకుంటాను. గెలవడం అంటారా, అదంతా కాంగ్రెస్ మహిమేగదండి!

* * *

ఎందుకైనా మంచిదని పుల్లయ్య అన్ని పార్టీలకూ దరఖాస్తులు పెట్టుకున్నాడు. కాంగ్రెస్‌లో ఇంటర్ వ్యూ కాంగానే ప్రజాపార్టీవాళ్లు పిల్చారు.

ప్రజాపార్టీ: మీరు ఎన్నాళ్లబట్టీ కాంగ్రెస్‌లో ఉంటున్నారు?

పుల్లయ్య: నేను కాంగ్రెస్‌లో అంటూ ఏప్పుడూలేను. ఖద్దరు కట్టటమే కాంగ్రెస్‌లో ఉంటం అయితే స్వరాజ్యం వచ్చినప్పట్నుంచీ కాంగ్రెస్‌లో ఉంటున్నట్లే అనుకోండి.

ప్రజాపార్టీ: అంతకుముందు ఎందులో ఉంటున్నారు?

పుల్లయ్య: మా వూళ్లో ఉంటూ ఉండేవాడ్ని.

ప్రజాపార్టీ: కాంగ్రెస్‌లో చేరి, ఆ సంస్థమీద అపవ్యాయపుట్టి బయటికి వచ్చినవాళ్లే మా పార్టీవాళ్ళంతా. మరి మీలాంటివాళ్లకు స్థానంఉండదేమో!

పుల్లయ్య: మీఅందరికీ, కాంగ్రెసులో చేరి కొంతకాలం ఉన్నతరువాత ఆ సంస్థం మీద విరక్తిపుడితే, మాలాంటి వాళ్లకు అవకు చేరకుండాపోతే విరక్తి పుట్టేందికదండి!

ప్రజాపార్టీ: అయితే మీకుఎప్పుడూ కాంగ్రెస్‌లో చేరాలనిపించలేదా?

పుల్లయ్య: అనిపిందట్లం. తుమ్మధ్యనే నేనూ కాంగ్రెసులో చేరదామనుకున్నాను.

ప్రజాపార్టీ: మరి ఎందుకు చేర్లేదు?

పుల్లయ్య: మీకుతప్పుంటే కాంగ్రెసులోనే చేరతాను. ఇద్దరూ పనికి రాకపోతే రంగాగారి రైతు పార్టీలో చేరతాను.

ప్రజాపార్టీ: నిన్ను నిలబెడితే నెగ్గుతావా? మీ ఖర్చు అంతా మీరు పెట్టుకుంటూ కేంద్రవిధి ఎంత ఇవ్వగలరు?

పుల్లయ్య: మూవోళ్ళు కాంగ్రెస్ బలగం చాలావుంది. అంతకంతమాత్రం వాళ్ళిద్దరు కాంగ్రెసుకు ఎదురుగా నిలబడి నెగ్గలేరు. మీరనేకనే వాటికి ఎన్నికలు అయింతరవాతగాని సమాధానం చెప్పలేను.

* * *

రంగాగారి రైతుపార్టీవారు ఖద్దరు అధ్యాయం కిందర్ని వచారించే పద్ధతి పెట్టుకోలేదు. ఎవరైనా పనే ఆపార్టీ పేరుతో ఎన్నికల్లో పోటీచేయవచ్చు. ఒకేస్థానానికి ఇద్దరు, ముగ్గురు పోటీ చేసినా అందులో ఎవరికీ ఎక్కువ బలం ఉంటో నెల్చినతరవాత వాళ్లే పార్టీలో చెప్పుకుంటారు. అంచేత పుల్లయ్య ఇంటర్ వ్యూకు పోవాల్సిన పనే లేకపోయింది. తవ్వుళ్లో ఈ కొత్తపార్టీ ఇంకా తలతిరిగేలు కొట్టి తమాద ఇంకోను రైతుపార్టీ తరఫున నామినేషన్ వేసిప్రయోజనం లేదని కూడా పుల్లయ్యకు తెల్పు.

* * *

హిందూమహాసభవుంది పిలుపు వచ్చింది. కళ్ళాలో, అక్కడికో పుల్లయ్య కాలా నోజల్దాకా తేల్పు కోలేకపోయి కూడు. చివరికి హిందూమహాసభ వాళ్ళదే వాళ్ళవూరు వచ్చింది.

హిందూమహాసభ: "ఏం పుల్లయ్యగారూ, ఖద్దరు కడుగూ మాకు దరఖాస్తు పంపించారు?

పుల్లయ్య: మా తాతగారివ్వాగారి పార్టీలో ఉండేవాడు.

హిందూమహాసభ: ఓహో! అలాగా; కంపోపారంపర్యంగా వస్తున్న దన్నమాట. అయితే మీరు ఆఖరుకి ధారత్ స్థానంకదానికి ఏం చేశారు?

పుల్లయ్య: కలవరించిపోయాను! మా అదుసుమీద మిసన్ కట్టుకుపోతే పాపాలుకు అధ్వాన్నమైపోతుందని చేశాను. పాపాలు సుర్రంలండీ ఎక్కువ తిక్కువ బాడుగ ఇస్తున్నాను.

హిందూమహాసభ: యి లా చేస్తే ఆఖండభారత్ ఏర్పడుతుందిటండి?

పుల్లయ్య: మరి ఏం చేయాలి? మీరు చెప్పండి చూస్తాను.

హిందూమహాసభ: పాకిస్తాన్‌లో యుద్ధంవస్తే మీరు ప్రాణాలు అర్పించాలి.

పుల్లయ్య: అది నువు అర్పించిం దాకా కూడా ఉంటయ్యా, పాకిస్తాన్‌తో యుద్ధం అంటూ వస్తే!

* * *

పోలిటికల్ పార్టీవాళ్ళుమాత్రం ఏ విచారణా లేకుండానే, ఏదురకటులూ పెట్టకుండానే పుల్లయ్యను తమపార్టీ అభ్యర్థిగా నిర్ణయించుకున్నారు. కొద్దో, గొప్పో ఉన్నవాడు. ఏ విషయం మీదా ఆతనికి ఖచ్చితమైన అభిప్రాయాలు లేవు. అందుకే ప్రమాదం కాంతరవరకూ ఏప్రణాళికనైనా అంగీకరిస్తాడు. అప్పుడప్పుడు దొంగ వ్యాపారం చేసేట్టు ఫీర్యాదులు వచ్చినా, పార్టీలో చెప్పించినతరవాత అతన్లో పరిణామ తీసుకురాగలం అని నాయకులు నమ్మారు.

ఈసంగతి తెలిసి కమ్యూనిస్టులు కూడా, పుల్లయ్య తమ అభ్యర్థి అని ప్రకటించకపోయినా, కమ్యూనిస్టులు అందరూ పుల్లయ్యగారి అభ్యర్థిత్వాన్నే బలపర్చాలని తీర్మానం చేసి పార్టీ కమిటీకి పంపించారు.

* * *

కామరాజ్యపరిషత్తు వారు గానీ, పార్వర్తుల్లాకులోని రెండు ముఠాల వారుగానీ పుల్లయ్య నియోజకవర్గం కోరలేకపోయారు.

పుల్లయ్య బ్రాహ్మణుడు కాదు అంటే చాలామంది జస్టిస్‌పార్టీవారు పుల్లయ్యకు వోటివేసే ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

* * *

జాతీయవేషం వాళ్ళదైనప్పటికీ పుల్లయ్య నియోజకవర్గంలో పోటీయే లేదు. దేశం మొత్తంమీద ఈ విధంగా పోటీలేకుండా ఎన్నికైనవాళ్లు తక్కువ మందైనా లేరు.

పుల్లయ్య తమపార్టీ అభ్యర్థి అంటే, తమ పార్టీ అభ్యర్థి అని అన్ని పార్టీలవారూ ప్రకటించుకున్నారు. పుల్లయ్యమాత్రం ఎవరి ప్రకటనలూ కాదన్లేదు.

ఈ విధంగా అన్ని పక్షాల విశ్వాసాన్ని చూరగొనగల్గినందుకు ప్రధానమంత్రి కాకపోయినా అనుకుంటా మంత్రి అయినా కాకపోయినా వ్యాయం అని మనస్సులో మాత్రం అనుకున్నాడు.

ఈసంగతి తెలిసి కమ్యూనిస్టులు కూడా, పుల్లయ్య తమ అభ్యర్థి అని ప్రకటించకపోయినా, కమ్యూనిస్టులు అందరూ పుల్లయ్యగారి అభ్యర్థిత్వాన్నే బలపర్చాలని తీర్మానం చేసి పార్టీ కమిటీకి పంపించారు.

* * *

కామరాజ్యపరిషత్తు వారు గానీ, పార్వర్తుల్లాకులోని రెండు ముఠాల వారుగానీ పుల్లయ్య నియోజకవర్గం కోరలేకపోయారు.

పుల్లయ్య బ్రాహ్మణుడు కాదు అంటే చాలామంది జస్టిస్‌పార్టీవారు పుల్లయ్యకు వోటివేసే ప్రయత్నాన్ని విరమించుకున్నారు.

* * *

జాతీయవేషం వాళ్ళదైనప్పటికీ పుల్లయ్య నియోజకవర్గంలో పోటీయే లేదు. దేశం మొత్తంమీద ఈ విధంగా పోటీలేకుండా ఎన్నికైనవాళ్లు తక్కువ మందైనా లేరు.

పుల్లయ్య తమపార్టీ అభ్యర్థి అంటే, తమ పార్టీ అభ్యర్థి అని అన్ని పార్టీలవారూ ప్రకటించుకున్నారు. పుల్లయ్యమాత్రం ఎవరి ప్రకటనలూ కాదన్లేదు.

ఈ విధంగా అన్ని పక్షాల విశ్వాసాన్ని చూరగొనగల్గినందుకు ప్రధానమంత్రి కాకపోయినా అనుకుంటా మంత్రి అయినా కాకపోయినా వ్యాయం అని మనస్సులో మాత్రం అనుకున్నాడు.

"యూరప్‌లోని స్వతంత్ర రాజ్యాలకు కమ్యూనిస్టులవేపు విరోచించడాలనే కోరికలేదు. కమ్యూనిస్టు ప్రమాదం ఈ వాడు ఒక్క యూరప్‌కే పరిమితమైపోలేదు; కొరియా మొదలుకొని ఇండోచైనా మలయా, బాల్కన్స్, జర్మనీదాకా పరివ్యాప్తమైవున్న భూభాగం అంతా ఈ ప్రమాదానికి లోనైవుంది. అందువల్ల ఈ ప్రమాదాన్ని మనం సరిగా ఎదుర్కోవాలంటే, అది అట్లాంటిక్ ఒడంబడికతో ఒక్కదానితో కాదు.

వివిధ ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో వుంచుకొని వాటికి అనుగుణమైన ఒక రకంగా వ్యవస్థను ప్రపంచ పరివ్యాప్తమైన దానిని నిర్మించుకోవలసి వుంటుంది. ఇందుకు తోడుగా ఈ వ్యవస్థలో పాల్గొనే వివిధ రాజ్యాలకు బలంచేకూర్చుకూడా చేయవలసి వుంటుంది" అని ఈడెన్ పేర్కొన్నారు.

"ఈ అన్నిటికంటే కూడా ముఖ్యమైన విషయం మరొకటి వుంది. ఈ పరిస్థితులను ఏర్పాట్లకు పరాయణంగా మనం భావించరూపొదు. ప్రపంచం మొత్తంమీద అంతర్జాతీయమైన ప్రభుత్వం ఒకటి ఏర్పడి దాని ఆధ్వర్యానికి వివిధ దేశాల లోబడివుండడం అలవర్చు కొనేటంతవరకు ప్రపంచంలో అపరిమిత శాంతిభద్రతలు ఏర్పడవు. ఇట్టి అంతర్జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేయడమే మన అంతిమ లక్ష్యం అయివుండాలి." అని ఈడెన్ ఉద్ఘాటించాడు.

ధిల్లీ ప్రభుత్వ ఋణం

న్యూఢిల్లీ, ఆగస్టు 20: నూటికి 8 రు. చొప్పున వడ్డీ ఇస్తామంటూ ప్రభుత్వం యీరుధ్వజ ప్రజలకు 50 కోట్ల రూ. అప్పు అడిగింది. ఈ అప్పుకు ప్రజల వద్దనుంచి తంబాలు పుచ్చుకోవటం ఇవాళే ప్రారంభించారు. తంబాలుపుచ్చుకోవటం ప్రారంభించిన 3 గం. 15 నిముషాలకల్లా కోరిన మొత్తం యాభైకోట్లూ వసూలయింది. మధ్యాహ్నం 12 గం. 15 నిముషాలకు తంబాలు పుచ్చుకోవడం ఆపివేశారు.

ఈ నెల 26 నేదీన గోళీబోలులో కామరాజ్ నాడార్ నామకరణ తీరగనుల మహాసభ జరుగుతుంది. శ్రీ పెరూరు జమీందార్ గారు అధ్యక్షత వహిస్తారు.

సోవియట్ రష్యా ఉపగ్రహ రాజ్యాలలో అశాంతి

షికాగో సమావేశంలో ఈడెన్ ప్రసంగం

షికాగో, ఆగస్టు 20: "రష్యా సామ్రాజ్యవ్యవస్థ క్రమంగా విచ్ఛిన్నమవుతున్నది. సోవియట్ యూనియన్ శత్రువులు సహించలేక బల్గేరియా, రుమేనియా మొదలైన ఉపగ్రహ రాజ్యాలు పటలేని కసితోను ఆగ్రహంతోను ఘూర్జిల్లిపోతున్నాయి" అని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆంథోనీ ఈడెన్ ఈ వేళ యిక్కడ షికాగో విశ్వరాజ్యపరిషత్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నాడు.

"బల్గేరియా రుమేనియాలలో ఈ మధ్య మంత్రులు మొదలుకొని చిన్నచిన్న ఉద్యోగులదాకా అసంఖ్యాకమందిని పదవులనుంచి తొలగించడం జరిగింది. ఈ బహిష్కరణలు ఈ అశాంతి ఈ రాజ్యాలయొక్క సామ్రాజ్యం కేంద్రాన్ని సూచిస్తున్నాయి. లోలోపల యింకా ఏమేమి లుకలుకలున్నాయో మనకు తెలియదు; అయితే ఒకవిషయం మాత్రం గట్టిగా చెప్పవచ్చు. పాశ్చాత్యరాజ్యాల పైచేయి వలం పెరుగుతున్న కొద్దీ ఈ అంతర్విరోధాలు మరింత తీవ్రమై ఇంకా ప్రస్ఫుటమైన స్వరూపం తాల్చగలవు.

"పాశ్చాత్య రాజ్యాలలో మిశ్రత్వం కాకపోయినా, కనీసం శాంతి పాలు కమ్యూనిజాన్ని పారిపోవాలని కమ్యూనిజం విజయం కాంక్షిస్తున్నట్లయితే, మిత్ర రాజ్యాలతో లోగడ చేసుకొన్న ఒప్పందాలను కమ్యూనిజానికి చిత్తశుద్ధితో అనుబంధపడం అవసరం. ముందు ముందు మనకు చాలా కష్టంగా కాలు రాసున్నాయి. ఇకముందే మనం పోయిన పాడు కాలం ప్రమాదాలనే ఎదుర్కోవలసి వుంటుంది. కాని లక్ష్యమీద దృష్టిని నిబద్ధంచేసి, మనం అంతా ఏకోన్ముఖులమై ముందుకు పోగలిగితే, కష్టనష్టాలన్ని తప్పక చేరుకోగలం. ప్రపంచంలో శాంతి భద్రతలను సుస్థిరంగా నెలకొల్పడం అన్నది మన కర్తవ్యం. ఎంతకూ

రేడియో

ఆగస్టు 23 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు. హిందీపాఠము శ్రీలు సంస్కృతులరామానంద ప్రవచనం ఎస్. ఎస్. సుందరేశ్వరరావు 1 మద్రాసు (వి) వరకు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (వి) వరకు 2-15 మన్నుతపాఠశాలా విద్యార్థులకు మనవేశపు ఆర్థిక శాస్త్రములు విద్యుచ్ఛక్తి ప్రవచనం ఎం. వి. కరవింపోరావు మారుతున్న అనియా దీపా ప్రవచనం పాఠశాలా చివర్య 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు అనివంపర రాగి ప్రవచనం ప్రశ్నలు జవాబులు అలంకారపాటలు.

సా॥ 5-30 పల్లవిపికి మాంతేరేవి 6 ఆంగ్లమున వా॥ 5-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 కథకుంబరి (వి) కొలదాన వాగ్రత్నం 6-30 గ్రామస్థుల కార్యక్రమం పక్షపాయిగోష్ఠి జాతీయగీతం విశేషాలు మాంతేరేవి ప్రకటనలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7-30 కంఠగళ 7-45 విమర్శిని కథనం కార్యక్రమం అప్పన్న పోతన్నదూరవళము రచన శాంతిశ్రీ మాధవపట్టణ శ్రీహరి సుధాసమాజంలో కథ పఠనము ప్రకటించుట కళాసిక 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 మన్నవిని మాంతేరేవి 9 ఆంగ్లమున వా॥ 9-15 ఎస్. అమ్మకాంతం వీణ 9-30 మంగళం

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 ఎం. కే. పార్థసారథి 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు కమలకుమారి 1 మహిళా సంఘం జానపదిమాలు అప్పటి వారణాసి పీరియడ్ కథ వెలగ వట్టిగాంధ విశాలాక్షి వేణుగానము కులుపకుమార ప్రవచనం 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1.50 వీణ సంగీతం (వి) 2-10 (ఎ) వరకు 2-15 మన్నుత పాఠశాలా విద్యార్థులకు కమలకుమార 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కమలకుమార 4 30 పాట్రత సంగీతం (వి).

సా॥ 5-30 ఎస్. వి. మన్నస్వామి అగస్త్యరం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6.20 కమలా అనంత కృష్ణన్ 7 జాతీయపై విజయ విద్యాసంగీతం 7-30 కమలప్రవచనం 7-45 (వి) వరకు 8-15 రాగం తానం పల్లవి మాంతేరేవి వెంకటాచలపతి 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రశ్నలకు 9-30 (వి) వరకు 10 పాట్రత్వసంగీతం (వి) 10-30 మంగళం.

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి. కె. కృష్ణమూర్తి (వి) 7-30 (ఎ) వరకు

మ॥ 12 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము శ్రీలు, సంస్కృతులు రామానంద ప్రవచనం ఎస్. ఎస్. సుందరేశ్వరరావు 1 గీత మాలిక 1-30 (ఎ)వరకు 1-40 వీణ సంగీతం (వి) 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (వి) వరకు 2-15 మన్నుతపాఠశాలా విద్యార్థులకు మనవేశపు ఆర్థిక శాస్త్రములు విద్యుచ్ఛక్తి ప్రవచనం ఎం. వి. కరవింపోరావు మారుతున్న అనియా దీపా ప్రవచనం పాఠశాలా చివర్య 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు అనివంపర రాగి ప్రవచనం ప్రశ్నలు జవాబులు అలంకారపాటలు.

సా॥ 5-30 (ఎ) వరకు 6-30 పాటుం సంగీతం (వి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం మన్యమపాడుగోష్ఠి జాతీయగీతం విశేషాలు ప్రకటనలు వరణ వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7-30 అనురూప పాఠశాల ప్రశ్నలు జవాబు కథనము ప్రవచనం టి. వి. రంగారావు 7.45 గీత సంగీతం (వి) 8 మనకేశ జానపదగేయాలు 8 15 (ఎ) వరకు 9-30 వి. ఎం. కృష్ణమూర్తి 10 విమానాలు (వి) కనుమందిరి రంగనాథ పాపయ్యార్ కథనము జవాబు వరణము కల్పాటి యుద్ధం విరోధి మహిళ హరిహరి మంగళ కనకశేఖర్ 10-30 మంగళం.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ కమిక 7-20 జాతీయ సంగీతం 7-30 కనక లాలమ్మ 8 ఆంగ్లమున వా॥ 8.15 జాతీయసంగీతం అంజారాన్ అప్పే.

మ॥ 12-30 ఉర్దూయా రాధే (వి) 1 వీణ కంపోజ్ 1.30 ఆంగ్లమున వా॥ 1-40 గోల్ కాన్యం (వి) 1.50 తెలుగున వా॥.

సా॥ 5.30 బాలవినోదం బృందగానము ప్రశ్నలు జవాబులు ఆనగరాల కథ బాలగోష్ఠి 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6 20 శాస్త్రీయసంగీతం 6.45 గ్రామసీమ గీతావళి ఎం వెంకట్రాజు 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ అధికారోత్పత్తి సంగీతము మమరు రూపకము పద్మావతి ఎం. వెంకట్రాజు వి పోలా మార్కెట్ రచన జానపదగీతము 8-15 హిందీ ప్రవచనం 8-30 గీత హైదరాబాద్ విద్యార్థులయాలకు ఆంగ్లమున ప్రవచనం 9-35 విరామ సంగీతం (వి) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9.30 మీరుగోరకపాలిక) 10-15 మంగళం.

కాళ్పారేషన్ బ్యాండు

మద్రాసు, ఆగస్టు 31: పెరంబూర్ బారక్సులో కాళ్పరేషన్ బ్యాండ్ వద్ద రేపు పాటుం కాలం బదున్నర ఏడున్నర గంటలకు కాళ్పారేషన్ బ్యాండు వారు ప్రదర్శనం ఇస్తారు.

కావలెను

కోడుమూరు పంచాయతీ బోర్డు,

(కోడుమూరు, కర్నూలు జిల్లా)

ఈ పంచాయతీ బోర్డులో పని చేయుటకు ఒక ఉమూస్తా పనికి దరఖాస్తులు 81—కి—61 గేదివరకు దిగువ పంతకరు దారుల తీసుకొనబడును. నెలకు 19/-ల డియర్ నెస్ అలవెన్సుతో తీతము స్కేలు 30-1-50 ఇవ్వబడును. అర్హత, ఎస్ ఎస్ ఎల్. సి.

కే. రామిరెడ్డి,
ప్రెసిడెంటు.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగుకు చిరునామా. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాగ్య లక్ష్మి" గోపాలపురం, తూ. గోదావరి.

వరంగల్లు జిల్లాలో సాయుధ దుండగుల దాడి

హైదరాబాదు, ఆగస్టు 20: మొన్న వరంగల్లు జిల్లాలోని ధర్మార్థిగ్రామం పై సాయుధ దుండగులు పెద్ద జట్టుగా వచ్చిపడి గ్రామపెద్దను హత్యచేశారనీ, మరి నలుగురిని గాయపరిచారనీ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ దుండగులు తుపాకులు, కత్తులు, గొడ్డళ్లు ధరించి వున్నారట. 6 తులాల బంగారం, రు. 800/-లు కొట్కా, 30 గొర్రెలు, కొంత నియ్యంకూడా వీరు లూటీచేసినట్లు తెలుస్తున్నది.

తిరుపతిలో బిల్లు కలెక్టరుపై కేసు

జామీనుకు మేజిస్ట్రేటు నిరాకరణ

తిరుపతి, ఆగస్టు 17: అసిస్టెంటు కమిషనర్ ఆఫ్ టాక్స్ ఆఫీసులో బిల్లుకలెక్టరుగా పనిచేస్తూవుండిన బి. రామకృష్ణయ్య అనే వ్యక్తి పై దాఖలైన జామీను దరఖాస్తు, అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు ఎం. రఘునాథరావుగారి వద్దకు నేడు విచారణకై వచ్చింది. ముద్దాయి అభ్యర్థి కొంతమేరచేసినప్పుడు జామీనుదారు రూ. 50 వేల వరకు వుండివచ్చునని, ఆ కారణంగా ఇప్పు డతనికి జామీను ఇవ్వ తగిన అర్హతలేదని పూర్తి కోర్టువారు ఇవ్వ లేదా పరిశీలించి జామీను ఈయ నిరాకరించారు. రామచంద్రయ్యకెట్టిని పి. పి. 409, 468, 477 సెక్షనుల ననుసరించి అరెస్టుచేశారు. అతనిపై డిపార్టుమెంటల్ విచారణ జరుగుతున్నది. (స్వ. వి.)

తిరుపతికాలేజీలో వి. కాం.

విద్యార్థుల ఆందోళన

తిరుపతి, ఆగస్టు 17: స్థానిక కాలేజీ అధికారులు ప్రచురించిన ప్రాస్పెక్టస్ పరిశీలించి వి. కాం. లో రెండవ భాగంగా తమిళకు తీసుకొని చేరిన విద్యార్థులంతా యిప్పుడు హిందీ తరగతులకు హాజరు కమ్మని తాకీదు చేశారు. ఇప్పటి కిప్పుడే ఒక నెల రోజులపాటు పాఠాలు గడిచాయి. ఈ విషయం దేవస్థానం కమిటీకి, ప్రిన్సిపాలుకు వివరించినా ఫలితం లేక పోయింది. రెండవభాగం విషయంలో ఇలాటి నిబంధనలుంటాయంటే కాలేజీలో ప్రవేశించేటప్పుడే తమకు దీన్ని ఏర్పాట్లు తాము లేకుండా వుండేవారమని విద్యార్థులు వాపోస్తున్నారు. (స్వ. వి.)

దేవస్థానం పత్రంలో దొంగతనం

తిరుపతి, ఆగస్టు 17: నిన్న దేవస్థానం పత్రంలో పనిచేస్తున్న చంద్రగిరి పబ్లిక్ కలెక్టరుగారి కారుకు రూ. 36/-ఎరగో అపహరించారు. అధికారులు పోలీసు విచారణ అందింది. స్వ. వి.

తిరుమల పంచాయితీకి నీటి సరఫరా స్కీము

తిరుపతి, ఆగస్టు 18: తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీవారు, వి. వెంకటస్వామినాయుడుగారి అధ్యక్షతన, యీ 11వ తేదీ సమావేశ మైనారు తిరుమల పంచాయితీకి నీటి సరఫరా స్కీము కు అర్హ గ్రాంటు ఇవ్వవలసిం దిగా కోరుతూ కమిషనర్ గారు పంపిన లేఖను ఆమోదించి, సూపర్విజన్ చార్జీలు ఇచ్చుటకు కమిటీ వారు ఒప్పుకున్నారు. స్వ. వి.

కర్నూలుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

మార్కాపురం తాలూకాలో కొందరి గెలుపు

మార్కాపురం, ఆగస్టు 18: కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘ సభ్యత్వ స్థానములకు, యీ తాలూకాలో జరిగిన నియోజకవర్గాలలో ఎన్నికోద్యోగి పిడతిల రంగారెడ్డిగారు, యీ పట్టణ రహదారి బంగాళాలో ఎన్నికలు జరిపించారు. మార్కాపురం నియోజకవర్గమున రామదుర్గ రామయ్యగారు జామీనేషన్ ఉపసంహరించుకొన్నందున్న పోటీలేకుండా ఎన్నికైనారు. అన్నపముద్రం నియోజకవర్గంలో యిమ్మడిశెట్టి హనుమయ్యగారు జామీనేషను ఉపసంహరించుకొన్నందున కొండిశెట్టి వెంకటరత్నంగారు, దూపాడు నియోజకవర్గంలో మిగతావారు తమ జామీనేషన్లు ఉపసంహరించుకొన్నందున కటికి లక్ష్మణరాయణగారు పోటీలేకుండా ఎన్నికైనారు.

పిరిధ్రదాపురం యెర్రగొండె నియోజకవర్గంలో అన్న రాజసోమసుందరం గారికిని, అన్నపురెడ్డి కాశిరెడ్డి గారికి తీవ్రంగా పోటీజరిగినది రెండు ఓట్ల మెజారిటీతో అన్నపురెడ్డి కాశిరెడ్డిగారు ఎన్నికైనారు.

హిందూ ముస్లిం ఐక్యత

ముఖ్యమంత్రి వెల్లోడీ ఉద్ఘాటన

హైదరాబాదు, ఆగస్టు 20: ముఖ్యమంత్రి వెల్లోడీగారు నిన్న కుల్బర్గా జిల్లాలోని ఒక దర్గాదగ్గ పుట్టుకు పు ప్రారంభోత్సవం జరిపారు. ఈ పుట్టుకులో హిందువులు, ముహమ్మదులు సమానమైన పుణ్యాత్మాంతో పాల్గొంటూ వుండటంవల్ల, సంస్థానంలో ఈ రెండు మతవర్గాలమధ్య ఎంతటి సామరస్యం కుదురుకొన్నదీ ఋజువుచేసినట్లు అవుతున్నదని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఆ దర్గాను లోగడ ఒక్క హిందువుని చేరిట హిందూ మతస్థులే కట్టించివున్నారనీ, ఈ విషయంలో ఆవాడు హిందువులు ముస్లింలు పరస్పర సహకారం ఎంతగా పాటుకొన్నదీ వ్యక్తంకావలదని అంటూ, సంస్థానంలో సదా యీ పద్ధతిని నిలిచివుండేలా అందరూ కృషిచేయవలసిందని కోరారు.

వెనుకబడిన తరగతుల సంఘం

హైదరాబాదులో ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 16. మద్రాసు, బొంబాయి, మధ్యప్రదేశ్ మొదలైన ప్రభుత్వాలవారు వెనుకబడిన తరగతులుగా వర్గీకరించిన్టి వివిధ కులాలనూ హైదరాబాదు ప్రభుత్వం చేతనూ దాసు క్రింపజేయించడానికిన్నీ, విద్య ఉద్యోగాలనూ కల్పించడం లోనూ, ఉద్యోగాలలోనూ కల్పవలసిన సంపాదించి పెట్టడానికిన్నీ హైదరాబాదు సంస్థానం వెనుకబడిన తరగతులసంఘం అని ఒకసంఘం ఈనాటి 12వ తేదీ వాడు ఏర్పాటు చేయబడింది. ఈ క్రిందివారు ఆడిహాక్ సంఘ, ఉపసంఘాలుగా సభ్యులై ఉన్నారు.

(1) శ్రీ కంకరీ లక్ష్మణాచారి, కృష్ణస్వామి, కె. ఈశ్వరయ్య, టి. వరసింహులు, పి. రామయ్య, కౌన్సిలర్ మాధవాచారి, పోలం వీరయ్య, బొజ్జం వరసింహులు, గజపతి రాయబర్గ, రఘువాధసింగ్, యస్. బాలయ్య, రంజిత్ సింగ్, కాబూ సింగ్, పెండ్యాల యాదయ్య, కేసరిసత్యయ్య రామచంద్రజీత్, కాబూరావు వర్గ, కాబయ్య, కాళోజీ, గుంటకవర సయ్య, బాగయ్యగార్లు.

(2) శ్రీ బొజ్జం వరసింహులు, గజపతిరాయవర్గ, కాబూరావు వర్గ, కంకరీ లక్ష్మణాచారి, పి. రామయ్య, టి. వరసింహులు, కృష్ణస్వామిగార్లు.

పాడుబడిన బావిలో 15 ఏండ్ల బాలిక శవం

కిందరాబాదు, ఆగస్టు 19: మొన్న బుధవారం సాయంకాలం కుర్రవారికి ఊరికాటు ఒక బావిలో 15 ఏండ్ల ఒక అమ్మాయిశవం తేలుతూ కనిపించినట్లు ఇక్కడికి వర్తమానం వచ్చింది.

ఎవరో సంఘద్రోహులు ఆ అమ్మాయిని బలాత్కారంగా దేవదీసుకొని పోయి, హత్యచేసి, శవాన్ని అపాడుబడిన బావిలో పడివేసినట్లు అనుకొంటున్నారట. ఈ సందర్భంలో కొందరు ముస్లీములను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు ఆంధ్ర రచయితల సమావేశము

హైదరాబాదు, ఆగస్టు 16: స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిన్నటి దినం స్థానిక బాలసరస్వతీ గ్రంథాలయంలో ఆంధ్ర రచయితల సమావేశము దేవులపల్లి రామానుజరావుగారి అధ్యక్షతన జరిగింది. తత్ఫలము భారతీ రాయణమూర్తి, తాళ్లూరి రామానుజస్వామి, దాశరథి, అద్దంకి, బెజ్జుర్తి, పి. యస్. అంజనేయశాస్త్రి, పింగళి రాజా లింగమూర్తి, కుంట్రిప్రగడ వెంకటేశ్వరరావు, భూపాలరావు బూర్గుల రంగనాథరావుగార్లూ, ఇంకా చాలామంది అందులో పాల్గొన్నారు. శ్రీమతులు ఇల్లిందల సరస్వతీదేవి, లోకనందిని సత్యవతీదేవిగారు కూడ తమ సభకు దయచేశారు.

రచయితలు తమ రచనలను వినిపించి సందర్భాన్ని శ్రోతల కానందింపజేశారు. రచయితలు తమ రచనలను ప్రజా సమస్యలను తీసుకొని చేయవలయునని, అట్లు చేయనిచో నిర్జీవశక్తిని రచనలలో ఏర్పడుట తప్పదని అధ్యక్షులవారు కొట్టివేశారు.

పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రప్రభుత్వ కార్యక్రమం

శాసనసభలో ప్రభుత్వప్రకటన వివరాలు

మద్రాసు; ఆగస్టు 20: "ఆ మహాధాన్యాల విషయంలో ముఖ రాష్ట్రం అన్న రాష్ట్రాలకు దీటికట్టుగా వుంది. ఈ కొరత తీరాలంటే పరిపంట అభివృద్ధి కావాలి. ఇప్పుడు ప్లానింగు కమిషన్ వారి పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన పెద్ద ప్రాజెక్టుల వల్ల గోదావరిపంట అభివృద్ధిలోకి రావచ్చునాని, అందువల్ల పరి నియ్యం తీసికునుకు ఒరిగేదేమీ లేదు. ఇక మన పాలపట్టి కొరత తీరాలంటే కృష్ణా గోదావరీ జలాలను ఇంకా ఇతర దక్షిణదేశపనీ జలాలను వ్యాపింపచేసుకొని, వాటిని కొత్త పొలాలకు మళ్లించి పుష్కలంగా పరి పంటేట్టుగా చూసుకోవలసివుంది. అందుకుగాను మద్రాసు ప్రభుత్వం ఒక పంచవర్ష ప్రణాళికను తయారు చేసింది. భారతి పంచవర్ష ప్రణాళిక ప్రథమ భాగంలో గాకపోయినా, రెండో భాగంలో అన్నా ఈ పథకంలో నిర్మించిన ముఖ్యమైన ప్రాజెక్టులకైనా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నాం" అనిమద్రాసు ప్రభుత్వం తేనె కమిషన్ ప్రణాళికను గూర్చి ఒక ప్రకటనను శాసన సభల పంయుక్త సమావేశంలో ప్రభుత్వ అందజేసింది.

ఈ 15 సంవత్సరాల ప్రణాళికలో మొత్తం 52 ప్రాజెక్టులు వున్నాయి. కృష్ణాగోదావరీ జలాల పథకమే నిలియాగానికి ప్రాముఖ్యం ఈయబడింది. ఇందులో మొదటిస్థానం కృష్ణా పెన్నారు ప్రాజెక్టుకు ఇచ్చారు. రెండో స్థానం రామపాద సాగరంకు లభించింది. ఈ రామపాద సాగర నిర్మాణం రెండు దశలలో పూర్తిచేయవచ్చు నని సూచన ఇందులో వుంది. దీని నిర్మాణానికి అయ్యేఖర్చు మొత్తం 10650 లక్షల రూపాయలు. అయితే ఈ ప్రాజెక్టును గూర్చిన ప్రస్తావన ప్రస్తుతం అమలు జరపాలనుకుంటున్న పంచవర్ష ప్రణాళికలో లేదు.

ఈ పంచవర్ష ప్రణాళికలో 14 నీటి పారుదల పథకాలకు సంబంధించిన స్కీములు, 11 విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన స్కీములు వున్నాయి. ఈ రెండు రకాల స్కీములు అమలు జరగడానికి కావలసిన ధనం 12197 లక్షలు అంటే దాదాపు 122 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని అందజాలు వేసివున్నారు. అయితే ఇందులో చాలా స్కీములు యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరిచి ప్రభుత్వం పొగిస్తూనే వుంది అన్నట్లే ఈ 122కోట్ల మొత్తంలో కనీ 40 కోట్లు ఇందు నిమిత్తంగా ఖర్చు అయినవాయి. మిగిలిన 80 కోట్ల రూపాయలను వచ్చే 5 ఏండ్లలోనే వ్యయపరచడం జరుగుతుంది. అయినా ఈ 5 ఏండ్ల లోపుగానే అంటే మరో రెండేండ్లలోనే ఈ స్కీములు చాలా భాగం పూర్తిఅయి, 10 లక్షల ఎకరాలకు పైగా కొత్తధూమ సాగులోకి వస్తుంది. ఇప్పటికంటే రెట్టింపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఈ పంచవర్ష ప్రణాళికలో మద్రాసు రాష్ట్రానికి సంబంధించినంతవరకు పున్న అంశాలకు అనులు జరపడానికి ప్రభుత్వం కమిషన్ వారి సూచనలనే అనుసరించ దలచుకొన్నది. కారు అన్ని ప్రాంతాలకు ఉపయోగంగా వుండేలాగున కొన్ని సూచనలు చేశారు. ఆ సూచనలనుబట్టి తూర్పుగా డబ్బును సమకూర్చు కోవాలని ఈ ప్రభుత్వం ఆశిస్తున్నది.

(1) రాష్ట్రం ఆదాయంలో అభివృద్ధి పథకాలకింద వినియోగించడానికి తేలే మొత్తం— 80కోట్లు

(2) ప్రభుత్వం ఖర్చులో పొదుపువల్ల మిగుల్చదలచుకొన్నది— 5కోట్లు

(3) డిపాజిట్ వ్యవహారాలలో తేలే మిగులు— 8కోట్లు

(4) అప్పులమూలంగా— 17కోట్లు

(5) విల్వలలోంచి గ్రహించ దలచుకొన్నది— 27కోట్లు

(6) కేంద్ర సహాయం— 80కోట్లు

(7) అదనపు పన్నులద్వారా— 20కోట్లు

మొత్తం 187కోట్లు

అయితే ఇందులో కేంద్ర సహాయం విషయమై కొంచెం తేడాగా వుంది. కమిషన్ వారు ఆ సహాయం 20 కోట్లకు పెంచి జరగకాదన్నారు. ఈ ప్రభుత్వం 80 కోట్లు ఇస్తుందని కలలుకంటూ తయారు చేస్తున్నది. ఎందుచేత నంటే, కేంద్రం సహాయం అంతకుమేరకు జరక్కపోతే పన్నులు ఎక్కువగా విధించవలసి వుంటుంది. పన్నుల మూలంగా ఎట్లాగూ 20 కోట్లు తీయవలసి వుంటాయట్టే, ఆ అదనం 10 కోట్లు కూడా కేంద్రం ఇస్తుంటేనే రాష్ట్రంలో పన్నుల భారం మరీ ఎక్కువై పోకుండ వుంటుంది. అసలు ఈ రాష్ట్రంలో పన్నుల భారాన్ని ఇప్పటికన్నా హెచ్చించే పనికానేరదు. అయినా పాలకుడు కోట్ల చొప్పున ఈ ఐదేండ్ల మీద 20 కోట్లదాకా ధనాన్ని పన్నుల మీద వసూలు అయిపోయింది. పన్నులమీద అంతకన్నా ఎక్కువ భారం వేసే పనికానేరదు. కాబట్టి కేంద్రం చేసే సహాయంలో ఆ పది కోట్ల పెంపుదల సంబంధం అవుతుందని అశిస్తున్నాం.

పోతే ఈ పథకంలో పేర్కొనబడిన వ్యవసాయ సంబంధి స్కీములు, రకాయ నిక ధూపార ద్రవ్యాలకు సంబంధించినవి, మేరకపు విత్తనాలకు సంబంధించినవి చాలాతరకు. ఇప్పటికే పూర్తిఅయి, స్వయంపోషకంగా గూడా పనిచేస్తున్నాయి. మరికొన్ని పథకాలు పడబడ్డాయి. ఇందునిమిత్తం ప్రభుత్వం 16 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. వాతావరణాలు చూసుచేయడం, కొత్త రకాలు పుల త్రివ్యవసాయ ఇందులోఅయ్యే వ్యయం గూడా ఈ మొత్తంలోనే ఇమిడివుంది. అధికాహారోత్పత్తి కార్యక్రమంక్రింద ఖర్చుగూడా ఆమొత్తానికి తీసుకుంటున్నది. వైద్య కార్యాలకు, ప్రజారోగ్యరక్షణకు 12 కోట్ల రూపాయలు అంచనావుంది. ఇందులో 7 కోట్లు నీటి సరఫరా, మురికి నీటి పారుదల పథకాలకు వినియోగింపబడుతున్నది. 1½ కోట్లు మలేరియా నిర్మూలనకు, మిగిలింది అప్పగ్రుల అభివృద్ధికి, గుంటూరు, మధురా వైద్యకళాశాలల అభివృద్ధికి తిరిగిన పథకాలకు వినియోగింపబడుతుంది. విద్యకోసం 8 కోట్లు ఖర్చు అన్నారు. అందులో ఎక్కువ భాగం ప్రాథమిక విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టబడుతుంది. ఇతర విషయాలకి అంచనా చేసిన మొత్తాలకు ఎట్లా ఖర్చు పెట్టవలసివుందో, అందుకు సవివరంగా పథకాలు తయారు అవుతున్నాయి.

ప్లానింగు కమిషన్ పంచవర్ష ప్రణాళిక మూస్తే, అందులో మద్రాసు రాష్ట్రంపాలు ఎక్కువగా కన్పిస్తుంది. మద్రాసు రాష్ట్రం రాబోయే పథకాలకు అనులు జరపడానికి అంచనాచేసిన మొత్తం ఎక్కువగావున్నట్లు కన్పిస్తుంది. అయితే, యీ అంచనాలలో కేంద్రంపరిస్తున్న భారం ప్రాముఖ్యంగాదు. బ్రహ్మాండంగా ప్రాజెక్టు, దామోదరలోయ ప్రాజెక్టు, హీరాకుడ్ ప్రాజెక్టు నీటి పారుదల పథకాలు మద్రాసు రాష్ట్రానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. ఇవి కాకుండా మద్రాసు రాష్ట్రంలో కేంద్రం 176 కోట్లకు పైగా ఖర్చుపెట్టవలసివుంది. ప్రాజెక్టులవల్ల పశ్చిమ కోస్తా, పంజాబు, బీహారు, ఒరిస్సా రాష్ట్రాలు అనుభవాన్ని పొందుతాయి. ఈ ప్రాజెక్టులకు అయ్యే ఖర్చుల్లో ఆయా రాష్ట్రాలు పరిశీలించవలసిన బాటాఎంతవుంటుందో, బాటిని, ఆయా రాష్ట్రాల విషయంలో అంచనావేసిన ఖర్చులకు కలిపి కూడితే గాని, బాటి పొదుపు బడిన భారంయొక్క అసలు విలువ తేలదు.

ఈపంచవర్ష ప్రణాళిక యొక్క పద్ధతిత్వంలో నీటిపారుదల పథకాలకు, విద్యుత్తుత్పాదక పథకాలకు, వ్యవసాయాభివృద్ధికి ఎక్కువ ప్రాముఖ్యం ఈయబడింది. అట్లాగే మన రాష్ట్రానికి కేంద్ర పథకాలలో గూడా ఆ ప్రాముఖ్యం కల్పిస్తుంది. కమిషన్ వారి అంచనాల ప్రకారం వ్యవసాయం, అనుబంధాల అభివృద్ధికి యీ రాష్ట్రంలో పంచవర్ష ప్రణాళికను అనుసరించి 2190 లక్షలు రు. ఖర్చుపెట్టవలసివుంది నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుదుత్పాదక ప్రాజెక్టులు, నీటిపారుదల 8040 లక్షలు లెక్కకేశారు. పరిశ్రమలలో మధ్యతరహా పరిశ్రమలకు 126.86 లక్షలు, ఇతర పరిశ్రమలకు 85.14 లక్షలు మొత్తం 212 లక్షలు అంచనావేశారు. రోడ్లు, రవాణా సౌకర్యాలు, విద్య 500 లక్షలు. సామాజిక సేవా కార్యాలకు 2759 లక్షలు, ఈ విధంగా మొత్తం ఈ ప్రణాళిక క్రింద మద్రాసురాష్ట్రం పరిశీలించవలసిన ఖర్చు 18701 లక్షల దాకా వుంది.

ఇక ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిన ఇంజనీరింగు వ్యవస్థను మద్రాసురాష్ట్రంలో పొదుపుగా నిర్మించుకోవలిగాం. ఈ వ్యవస్థలో కొంత మంది ఖండాంతరి ఖ్యాతిగాంచి వుంది. యంత్రాలు, రవాణా సౌకర్యాలు అన్నీ పుష్కలంగా వున్నాయి. ఇందుకు కావలసిన కర్మాగారాలు సుష్ఠుగా పని చేస్తున్నాయి. పారిశ్రామిక నిపుణులకొరత ఏర్పడకుండా యూనివర్శిటీని మంచి జాగ్రత్తపరచి కొలను కొత్త ఇంజనీరింగు కాలేజీలను నెలకొల్పుతున్నాం. పాలీ టెక్నిక్‌లు ఎన్నో పెట్టాము. వీటి అన్నింటిలోనూ తీయారైన విద్యార్థులు ఎంతోమంది చదువుకు వచ్చేవాళ్లు వున్నారు. వీటి అన్నింటికీ తోడుగా సమర్థులైన కంట్రాక్టర్లు, సరుకులు సరఫరాదారులు అయిన కాంట్రాక్టరులను వ్యవస్థలు ఎన్నో ముందుకు వస్తున్నాయి. వీరు కొలుకు 20 కోట్లకుపైగా పెట్టుబడుల పెట్టే స్థితిలో వున్నారు. ఇక విద్యుచ్ఛక్తి బాగా తక్కువగా లభించడంవల్ల ఈ పథకాలను అన్నిటిని నిర్వహించేందుకు అవసరమైన పరిస్థితులు రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నది. ఇవి అన్నీ ఆలోచించి, ఈ రాష్ట్రప్రభుత్వం తమ 15 పంచవర్ష ప్రణాళికలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులనైనా, ఎట్లాగూ ఒక అనుమానిక ప్రణాళిక అంటూవుంది. కాబట్టి, అందులో కొన్నింటిని చేర్చవలసిందిగా కోరుతున్నది.

మదరాసు ధరలు

మద్రాసు, ఆగస్టు 21.

బంగారం-పెండ వేదమధ్యాహ్నం 1 గంటకు కడపట 1-8 ఎర్రపుబొమ్మ పేర్పుతూపుతో తు. 78-6-0 పెట్టాలంగారు తులం 115-0-0 నూనె బంగారు 112-4-0 పేరుపెండ తులం 100-8 (శేష) 192 0-0 పెండ తులం 1-8 2 0-0.

వెండి తులగా: (531 కా 1-8 పేర్పుతోపాటు గిడ్డంగుల పెనిక్ పేర్పుతూతో పాటు) తరి తు. 192 195 వేడుకపగలూ పేర్పుపెండ్ల ఎలో 3% డామిక్ (500 కా) తు 375-0-0 పెంగాలు నూనె (37½ పొడుగు గల కడ్డా) ఒకటి-

బొంబాయి పెండి బంగారు మార్కెటు

బొంబాయి, ఆగస్టు 21: నేటిమధ్యాహ్నం 2-0 గంటలకు బొంబాయి పెండి-బంగారు మార్కెటు ధరలు పెండి (100 తు) రు 189-6-0, బంగారం (తు 1 కి) రు 118-14-0, పాదరికి 18 రు77-12-0.

ఢిల్లీ మార్కెట్ ధరలు

బన్నీధర్ పరిమాణములో, సుగంధద్రవ్యములకు కమిషన్ ఏజెంట్లు గడ్డోడియా మార్కెటు, ఢిల్లీ.

ఢిల్లీ, ఆగస్టు 17, 84½ పౌనుల పుణుగు 1 కి దరలు మరియాలు 560-0-0, జనంగాలు 295 కా ఏ కి కిక్కు 100-0-0, రాంకి 170-172 ఏంతుకు. మేలర్ 180-185 దక్కన్(శేష 1-8)రు 28, 38-0-0 కక్కుడు పెనంగ్ (పుణుగు 1-8) 90-92 ఏంపూరం 80-81 తుంగుబాలు 115-0-0 వమ్ము-వంగ 37-0-0 ఉడోర్ 31-37 ఏలకులాలర్ 25-26 దుగ్గరాలు 33-0-0 గడ్డ 31-0-0, కడోర 83- కొబ్బరి - తప్పుడు 92-98, వగుబియ్యం 38-0-0 పెరక కాయలు 85- కెర్లంకర్ర 65-85, ధనియాలు, విస్నపి- 70-85, పెద్దపి 58-70 అల్లాల మార్బా 34-36 కర్పూరం 41-45 పోప 60-75, మెంతులు 22-25 మూసి దినుగు 40- 75, పొప్పాయిగింజలు 60 62 మెహందీ పూత్ మార్కు 40-0-0, బాదం170 కమిషన్ 100-0-0 తీపిపప్పు 170-175.

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(వప్పుడాడు గుమ్మా అర్జయ్యగారి పెంకటేశ్వర)

హైదరాబాదు, ఆగస్టు 21: బంగారం తులం 18 188-0-0 ; పెండ 100 కు 318.0.0.

పట్టా ఒకటికి పసుపు 60-75 పెసలు 48 49 కందులు 50-53 మినుములు 72-75 బంగాళ 58-60 ఉలవలు 46 49 కందిపప్పు 71-73 కందిపప్పు చిన్న పి 68-0-0 పెసరపప్పు 80 85 మినపపప్పు 108-110 శేనగపప



VERIKOLD బాటిల్ కూలర్సు



4, 6, 8, 10, 12 బాటిల్ సైజులలోను పొడాగాను, కొంటినేషన్ టైపులలోను, కోపలాండ్ యూనిట్లతో గాని విట్రోక్రైట్ పాకెట్సుతో గాని తయారు చేయబడినవి దొరకును.

REFRIGERATORS & HOME APPLIANCES LTD.,
Refrigeration Engineers & Water System Specialists,
1/27 GENERAL PATTERS ROAD, MADRAS 2
HAZ-19

Balson
(బాబ్సన్)
పర్సులు
బుష్ షర్టులు
పైజామాలు
ఇతర రెడీమేడ్ దుస్తులు.
వ్యాపారి భోగట్టాలకు చీఫ్ ఏజంట్లకు వ్రాయండి:
వి.సి. రామలింగం & సన్సు
2/422, మింటు స్ట్రీట్,
మదరాసు
Balson Shirts
ఏజంట్లు, డీలర్లు కావలెను.

విజయకమర్షియల్ బ్యాంక్ లి.
హెడ్ ఆఫీసు:— విజయవాడ
బ్రాంచీలు:- విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి, ఏలూరు, కోవ్వూరు, తణుకు, తెనాలి
సీజను డిపాజిట్లు
8 మాసములనుంచి 9 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును. సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొప్పున వడ్డీ యివ్వబడును. రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును.
మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

సింధియా
మదరాసు — రంగూను రెగ్యులర్ సర్వీసు
ఎస్. ఎస్. "ఎంగ్లిస్టన్"
పైన తెల్పిన స్టీమింగు స్టీమరు ప్రయాణికులతోను సరకులతోను
29—8—51 తేదీ
మద్రాసునుంచి రంగూనుకు బయలుదేరనున్నది. ఇందు ఒకటి, రెండవ తరగతులలోను డెక్ తరగతిలోను కావలసినంత స్థలమున్నది. ప్రయాణము చేయదలచి, కావలసిన స్థాన్ పోర్టు కలిగియున్నవారు బుక్కింగులకు, ఇతర వివరములకు దిగువ తెల్పినవారికి వ్రాయగోరెదము లేదా వారిని చూడగోరెదము.
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌతర్ అండ్ కో.,
41, లింగి చెట్టి వీధి, మద్రాసు 1.
టెలిగ్రాం అడ్రసు :"JALANATH", మద్రాసు. టెలిఫోన్ నం. 4972.
జెనరల్ ఫ్యాసెంజరు బ్రోకర్లు : ఓ యస్. సాలిక్ తంబి మారిక్ & కో,
25, ఎర్రబాలుచెట్టి వీధి, జి. టి. మద్రాసు. ఫోన్ : 4728.

కీ॥ శే॥ రుక్మిణమ్మగారి సేవా ప్రశంస

రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం

మద్రాసు, ఆగస్టు 21: మద్రాసు అసెంబ్లీ సభ్యురాలుగా ప్రశంసనీయమైన సేవచేసిన శ్రీమతి ఆదంట రుక్మిణమ్మగారి మరణానికి సభవారు గాఢ సంతాపాన్ని వెల్లడిస్తున్నారనీ, వారి కుటుంబానికి తమ సానుభూతిని వెల్లడిస్తున్నారనీ మద్రాసు శాసనసభా నాయకులు చెజర్ల గోపాలరెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని మద్రాసు అసెంబ్లీవారు ఆమోదించారు. సభానాయకులు మాట్లాడుచూ రుక్మిణమ్మగారు భారతదేశంలో ఉప్పు సత్యాగ్రహంలో కొయిలుకు వెళ్లిన ప్రథమ స్త్రీ అనీ, మంత్రిగా దేశీయ వైద్యాభ్యుదయానికి ఎంతో కృషితో పనిచేసిందనీ అన్నారు. ప్రజారంగంలో శ్రీమతి రుక్మిణమ్మగారుగావించిన బహుముఖసేవను ప్రశంసిస్తూ మహమ్మద్ ఇస్మాయిల్ హమీద్ ఖాన్, కేశవ అమీరుద్దీన్, స్పీకరుగారలు ప్రస్తుతించారు. సభ్యులు నిలబడి ఉండగా తీర్మానం ఆమోదింపబడింది.

॥ శే॥ నాచియప్ప గౌండర్‌గారు

పెంటపాడు ఓమలూరు నియోజకవర్గం నుంచి సభ్యులైన శ్రీ. ఎ. నాచియప్ప గౌండర్ గారు పదినిముషాల క్రితం మాంటుబోడ్డు గవర్నమెంటు హాస్పిటలులో మరణించారని వార్తవచ్చిందని స్పీకరు ప్రకటించారు. శాసనసభా నాయకులు ఈ అకస్మాత్ వార్తకు తమ విచారాన్ని వెల్లడిస్తూ సభవారి సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి హార్దిక సానుభూతి తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారు నిన్న సభకు వచ్చారనీ, వారి ప్రక్క నే తాము కూర్చున్నామనీ, అయితే కొన్నాళ్లుగా వారు క్షయరోగంతో బాధపడుతూ ఇవాళ పెద్దురుకక్కుకు చచ్చిపోయారనీ అన్నారు. శాసనసభా సభ్యునిగా, ప్రజా సేవకునిగా గౌండర్ గారుచేసిన సేవను ఇస్మాయిల్ సాహెబ్, హమీద్ ఖాన్, టి. ఎస్. పట్టాభిరామన్, స్పీకరుగారలు ప్రశంసించారు. సభ్యులు నిలబడిఉండగా సంతాపతీర్మానం ఆమోదింపబడింది. కీర్తిశేషుల స్మారకార్థంగా సభ రేపటి వరకూ వాయిదా వేస్తున్నామని స్పీకరు ప్రకటించారు.

అసెంబ్లీలో ప్రత్యేకవర్గం

మద్రాసు అసెంబ్లీలో ప్రకాశం, కరంత్, విశ్వనాథం ప్రభృతులు 14 మంది పేరుగా కూర్చోవడానికి, కొన్నిసార్లు పల్లురు పేర కూర్చోవడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా శాసనసభ, చట్టసభ అధ్యక్షులను కోరారు. అసెంబ్లీ సభ్యునిగా తెన్నేటి విశ్వనాథంగారు సోమవారం ప్రమాణం తీసుకున్నారు.

లెజిస్లేటివు కవున్సిల్ సమావేశం

మదరాసు, ఆగస్టు 20: లెజిస్లేటివు కవున్సిల్ నేటి మధ్యాహ్నం శ్రీ ఆర్. రామకృష్ణం రాజాగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ పి. ఆర్. కె. శర్మ, శ్రీదుక్కిలి లక్ష్మీపతి శ్రీ కె. నాచియప్ప గౌండర్ మరణమునకు సంతాపించి సానుభూతి తీర్మానం చేశారు. సభానాయకుడు డా॥ రాజన్ సానుభూతి తీర్మానాలను ప్రతిపాదించారు. జనాబ్ ఫరూకీ సాహెబ్ ఆర్. సూర్యనారాయణరావు, శ్రీమాన్ హెన్స్‌మన్, కె. టి, యం. అహమ్మద్ ఇబ్రహీం, ఆదిత్యన్ గార్లు కీ॥ శే॥ పేరలను ప్రశంసించారు. అంతట అధ్యక్షులు కీ॥ శే॥ వెడ గారవ సూచకముగా సభను బుధవారం 12 గం॥ ల వరకు వాయిదా వేసినట్లు ప్రకటించారు.

శాసనసభ్యుడు నాచియప్ప గౌండర్ మృతి

మద్రాసు, ఆగస్టు 21. హృదయవ్యాధితో బాధపడుతున్న మద్రాసు శాసనసభ్యుడు (అసెంబ్లీ) నాచియప్ప గౌండర్ గారు నేటిఉదయం 10 గం॥ కు మద్రాసు ప్రభుత్వ భవనంలో మరణించారు. వీరు నిన్న శాసనసభల సంయుక్త సమావేశానికి హాజరైనారు వీరి శవాన్ని పేలంకు తీసుకొని వెళ్లారు.

స్కూల్ ఫైనల్‌లో తిరిగి డిటెన్షన్ పద్ధతి?

ప్రభుత్వాలోచన: విద్యా సలహాసంఘ నిర్ణయాలు

మద్రాసు, ఆగస్టు 20: చెన్నరాష్ట్ర విద్యా సలహాసంఘ సమావేశం సోమవారం సాయంత్రం మంత్రి మాధవ మీనన్ గారి అధ్యక్షతను సమావేశమై పరీక్ష తప్పిన ఎస్. ఎస్. ఎల్. సీ విద్యార్థులకు ఉపాధ్యాయవర్గం ప్రయివేటు క్లాసులు పెట్టడానికి అనుమతిస్తూ తీర్మానించింది. తర్వాతఫారంలోకి విద్యార్థులను చేర్చుకోవడానికి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షుడుగా ఒక ఉపసంఘం జిల్లాల్లో నియమించాలనీ, 1958 నుంచి సెకండుఫారంలోకి ప్రవేశాలకు గూడా అల్లాంటి సంఘంవారి నిర్ణయాలు చెయ్యాలనీ తీర్మానించారు. డిటెన్షను పద్ధతి మళ్ళీ పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారు.

'అంగుళం మేరకూడా పాకిస్థాన్ చేజిక్కదు'

ఇండియాపై కరాచీ దురాక్రమణకు దిగితే జాతి ఏకమై ప్రతిఘటిస్తుందని మున్షీ హెచ్చరిక

షిల్లాంగ్, ఆగస్టు 20 ఇవ్వాళ సాయంత్రం ఇచ్చట జరిగిన బ్రహ్మాండమైన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ పాకిస్తాన్ ఇండియామీద 'దాడి జరిపితే, భారతదేశం ఆదండయాత్రను ఒక్కమనిషిగా ఎదుర్కొనడాన్ని చూడగలదని, భారతదేశంలో ఒక్క అంగుళంగూడా పాకిస్తాన్ పాదాక్రాంతం అయ్యే సందర్భం ఎప్పుడూ కల్గదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ కే. ఎం. మున్షీ ఉద్ఘోషించారు.

అయితే జరిగిన పతనంలోంచి పాకిస్తాన్ యుద్ధవ్యవసరం కొంతవరకు కన్పిస్తున్నాయి. కాలక్రమేణా ఈ సిద్ధి తగ్గిపోతుందనే సమయం ఆసన్నమైనదని అయన అన్నారు.

ఏమైనా సమరం ఎంతమాత్రం అప్రకటితమై వుండేందుకు వీలులేదని శ్రీ మున్షీ హెచ్చరించారు. కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని పణపెట్టాయిం దు కున్నాం. దాన్ని సంరక్షించుకొని, అక్షత్వాన్ని పదిలపరచుకోవడం మన అందరివిధి అయివుంది. ఎవరు ఈ అక్షత్వాన్ని భంగించి దురాక్రమణకు ఒడిగట్టినా, వారిని ఎదుర్కొని ప్రాణాలపణంగా మనం ఈ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి అని ఆయన స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌తో వుండుకున్న అన్ని తగాదాలను పరిష్కరించుకోడానికి ఇండియా ఎన్నో ప్రయత్నాలుచేసింది. ఈ ప్రయత్నాలు అన్నీగూడా పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న విడసభావం కారణంగా విఫలం అయిపోతూ వచ్చాయి. దీనికితోడు తూర్పుమధ్య ఆర్భాట యుద్ధాన్నాదంగూడా తలెత్తింది. ఎన్నింటి సైనా సహించవచ్చుగాని, ఇటువంటి ఉన్మాదాన్ని సహించటం కష్టం. పాకిస్తాన్‌తో యుద్ధానికి దిగాలన్న బుద్ధి ఇండియాకు ఎన్నడూ లేదు. ఎన్ని విధాల సాధ్యం అయితే, అన్ని విధాలా పాకిస్తాన్‌తో శాంతింగా వ్యవహరించాలనే మనం ప్రయత్నించాలం. అయితే ఈ ప్రయత్నాల వన్నింటిని పాకిస్తాన్ తన దురహంకార మూర్ఖగమనులైన చేయిదములతో భంగిస్తూ వచ్చింది. ఈ విషయం ఎట్లా అన్నా కొనసాగనీయండి, ఇందులో విజయంమాత్రం ఇండియాకే లభిస్తుంది.

ఈ మధ్య 15 మంది ముస్లిం పెద్దలు చేసిన ప్రకటనను గూర్చి శ్రీ మున్షీ తన వాక్పాటవాన్ని వెల్లడించారు. ఒక్కళ్లను మతాంతరులను చెయ్యాలని భావం హిందువులకు ఎన్నడూ లేదు. అల్పసంఖ్యాకులను రక్షించడం అన్నది ఈ జాతియొక్క విధ్యుక్త ధర్మం. అయితే ఈ దేశంలో ఇంకా కొంతమంది పాకిస్తాన్‌మీద మమకారం పెంచుకుని వున్నట్లయితే, అమమకారం జాతి, దేశం పట్ల పీనుగాలను గూడా అతిక్రమించిపోయేటంతగా వారిలో రాజుకున్నట్లయితే, అట్టి వారికి ఇచ్చట స్థానంలేదు. వారు హాయిగా పాకిస్తాన్‌కుపోయి వుండవచ్చు.

దేశంలో పంకుచితబుద్ధి పెరిగింది. దాన్ని హతమార్చాలి. దేశాన్ని బలిష్ఠంచెయ్యాలి. కాంగ్రెస్ లో అంతఃకలహాలు పుట్టినంతమాత్రంచేత, సంస్థ నాశనమైపోతుందని, పోనిస్తామని అనుకోబోకండి. కాంగ్రెస్‌కు అట్టి స్థితి ఎన్నడూ పట్టదు. కాలక్రమంలో అది శక్తివంతమైన, సుస్థిరపరిశీలితమైన, సక్రమ సుశిక్షణ విహీతమైనసంస్థగా ఈసంకటాల్లోంచి బాహిరిల్లి తీరుతుంది. కాంగ్రెస్‌లో జీవశక్తి వుంది. అది ఎన్నడూ తిరుగుపోదు దేశంవ్యక్తిత్వమును కాపాడాలన్నా, దేశాన్ని సంయోజితంచెయ్యాలన్నా, దేశంయొక్క ఆర్థిక సుస్థితిని పరిరక్షించాలన్నా, కాంగ్రెస్‌తప్ప మరి ఏ పార్టీయున్నూ, అందుకు సమర్థాలు కావు.

భారతదేశ తూర్పు సరిహద్దుల రక్షణ

శ్రీ ప్రకాశ్ హెచ్చరిక

లక్నో, ఆగస్టు 20 టిబెట్టు, బర్మా, పాకిస్తాన్ ఈమూడు దేశాల సరిహద్దులతోను సంపర్కంవున్న భారత ఈశాన్యప్రాంత రాష్ట్రం అస్సాం విషయంలో భారతప్రభుత్వం ఔదాసీన్యంఅంటూ వహించడం అసాధ్యం అని కేంద్ర శాస్త్రపరిశోధనల మంత్రి శ్రీ ప్రకాశ్ నేడు లక్నో విశ్వవిద్యాలయంలో "మన ఈశాన్యసరిహద్దులు-అస్సాం" అన్న విషయాన్ని గూర్చి ఉపన్యసిస్తూ ఉద్ఘోషించారు

అస్సాంరాష్ట్రం తాలూకు సమస్యలు కొన్ని భారతప్రభుత్వాన్ని వేధించేవిగా వున్నాయని, అట్టి వాటిల్లో కొండజాతుల సమస్య ఒకటని అయన అన్నారు. ఈ కొండజాతుల్లో కొంతమంది స్వయంపత్తాకాధికారం కావాలంటున్నారు. ఎన్నికలలో పాల్గొనడానికి నిరాకరిస్తున్నారు. ఇది భారతప్రభుత్వానికి కొంత మనస్తాపాన్ని కల్గిస్తున్నది అని అయన వివరించారు.

పోలీసు కానిస్టేబిల్‌కు ఉరిశిక్ష

శ్రీ హత్యనేరంలో విశాఖజిల్లా సెషన్సుజడ్జీ తీర్పు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, ఆగస్టు 19: 'లోవాడి' హత్యాభియోగంలో, పలపతిరావు పట్నాయక్ అనే మాజీ పోలీసు కానిస్టేబిల్‌కు ఉరిశిక్ష విధిస్తూ, విశాఖజిల్లా, సెషన్సుజడ్జి కె. వి. యల్. నరసింహంగారు గత గురువారంనాడు తీర్పు చెప్పారు. ఈ హత్యకు ప్రేరేపకులని నేరం మోపబడిన యం. అప్పారాయుడు, పి. హెచ్. పిమ్మన్నలను జడ్జీగారు విడుదలచేశారు.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. ఎల్. నరసింహరావు, నిందితుల తరపున జగన్నాథరాజు, ఎస్. వెంకటరావుగారలు వాదించారు.

క్రీడారంగం

మద్రాసు స్టేట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు

మద్రాసు, ఆగస్టు 21: మద్రాసు స్టేటు టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు పోటీలయందు నిన్న సాయంకాలం జరిగిన ఆటల ఫలితాలిట్లున్నాయి: బాయిల్ బాల్ పందు లయోలాకాలేజి, ప్లాన్లీ మెడికల్ కాలేజిని; పచ్చయప్ప కాలేజి ప్రెసిడెన్సీ కాలేజిని ఓడించినాయి వాలీబాల్ యందుపచ్చయప్ప కాలేజి; ప్రెసిడెన్సీ కాలేజిని; పాలిటెక్నిక్ కాలేజి, ఆర్ట్సు కాలేజిని ఓడించినాయి. టెన్నిస్‌యందు ఇంజనీరింగు కాలేజి ప్రెసిడెన్సీ కాలేజిని 3-1 ఆటలతో ఓడించింది.

ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్‌బాల్

కలకత్తా, ఆగస్టు 20: ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్‌బాల్‌టూర్నమెంటువందు నేడు స్పోర్టింగ్ యూనియన్ జట్టు, మూర్షిదాబాద్ జిల్లా స్పోర్టు సంఘం జట్టును; కాలీఘాట్ జట్టు, కెంపెడ్యూర్ జట్టును; మహాగౌర్ స్పోర్ట్ బాల్ సంఘంజట్టు, కిదర్ పూర్ జట్టును ఓడించినాయి.

పశ్చిమ గోదావరి జిల్లా
తాడేపల్లిగూడెంలో ప్రశస్తమైన పాటి నివేశస్థలం అమ్మకము.
స్థలం: తాడేపల్లిగూడెం స్టేషనుకు ఎదురుగా ఏలూరు కాల్వ ఆవతల గట్టున ఏలూరు రోడ్డువకు అంటి ఫుట్ బిల్డింగ్ ప్రక్క యున్నది. R. S. నెం. 18/1 లో 693¼ చదరపు గజాల ప్లాటు.
కలయువారు ఈ దిగువ చిరునామా గల వారితో వ్యవహరించవలెను.
క్రొవ్విడి సువర్ణపతిగారు,
ప్లాంటు బండరు, పరిపెల్ల.
గణపవరం పోస్టు. (ప. గో. జిల్లా)

కావలెను
ఆయిల్ మిల్ మెషినరి
అమర్చుటలోను మెయింటెనెన్సులోను బాగ అనుభవము అర్హత కలిగిన మెకానికల్ యింజనీరు కావలెను. వివరములకు: సాలా అండ్ కో, 171, చాపల్ రోడ్డు, హైదరాబాదు, దక్కన్.

దేవుని కోపమునుండి తప్పించు
కొనుటకు ఏలాగు పిలుస్తారికి ప్రభుయేసు క్రీస్తుని పూర్ణహృదయముతో నమ్ముట. ఆయనే మనవిగాద నున్న కోపము ధరించుకొన్నాడు. ఇది నమ్ముట ఏమి లాభము? దేవునితో సమాధానము, తీర్పు దినము నిమయమైధయము లేదు. దేవుడు హృదయముతో ప్రేమను పోయుట.
The "Roses" Kotagiri(Nilgiris)

వేలం నోటీసు
ఇందుమూలమున తెలియపరచునదేమనగా శ్రీకాకుళం పెటిల్ మెంటులో (కొజవాడివద్దయున్న కాశీపట్టివద్ద) యున్న వారింజతోట 1951 సంవత్సరములో ది 27-8-51 తారీఖున కవులుకుయిచ్చుటకుగాను తీర్మానించడమైనది. అతోటలోని చెట్ల వివరములు యీ దిగువ పుదహరించబడినవి. ఆతోజాన పెటిల్ మెంటు ఆఫీసుపద్దగుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు దొరవారు చేలము జరుపుదురు
(1) వారింజచెట్లు 54 (2) జామచెట్టు 2
(3) మామిడిచెట్లు 4 (4) మునగచెట్టు 1
(5) కర్వేపాకుచెట్లు 1 (6) చింతచెట్లు 6
(7) కాటిచెట్లు 43 (8) కాటిబొందలు 106
(9) కుంకుడుచెట్లు 4.
కవులుకు తీసికొనువారందరు ఆతోజాకుహాజరై పాట పెట్టవలయును పాట దారులు చేలమునకు ముందుగ 100-0-0 (నూరు రూపాయలు) డిపాజిట్ కట్టవలయును. పాటలో గెలుపొందనివారికి డిపాజిట్ తిరుగ వాపసు చేయబడును.
(Sd) కె. దామోదరశాస్త్రిగారు,
జిల్లాపోలీసు సూపరింటెండెంటు
గుంటూరు.

ప్రకటన
పేటెంట్లకు, డిజైన్లకు, ట్రేడ్ మార్కులకు, రిజిస్ట్రేషన్ వగైరాలకు మమ్ము సంప్రదించండి.
THE ACME TRADING Co.,
Chandni Chowk, Opp Central Bank, Delhi-6

మలేరియా
మా బిడ్డను ఒకటోవు
ఊపేసింది!

తుదకు దానికి
'పాలుడ్రిన్'
శరణ్యమైనది
అసలు మా బిడ్డను మేము మాను ఇంటికి తీసుకువెళ్లక పోతనే బాగుండెదనిపించింది. బడికి మరల చేరవలసిన రోజునే, అది మలేరియా మూలంగా మంచం పట్టింది. కొద్దివారాలలోనే నీరసపడి, తడపలాగ అయిపోయింది. జ్వరతీవ్రత దానిని తుడిచేసింది. ఎవ్వరూ దానిని అపలేకపోయారు. తరవాత, ఒక మిత్రుని సలహాపై బిడ్డకు రోజూ ఒక 'పాలుడ్రిన్' బిళ్ళ ఇస్తూవచ్చాము. మూడు వాయగు రోజుల లోపుకి జ్వరం మాయమైనది. అప్పటినుండి మేమందరమూ ప్రతి ఆదివారం భోజనానంతరం ఒకొక్క 'పాలుడ్రిన్' బిళ్లను మేమిస్తున్నాము. మళ్లా మాకుటుంబంలో ఎవ్వరికీ మలేరియా పొకలేదు.
ICI పాలుడ్రిన్
ట్రేడ్ మార్కు
మలేరియా నివారణకు దివ్యౌషధం
అంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
IX-P 1417 P

గుంటూరు మునిసిపల్ టెండరు నోటీసు
ఈ దిగువ నుదహరించబడిన 12 రోడ్డు పనులకు 29-8-51 తేది సాయంత్రము 4 గంటలవరకు సీలుచేసిన టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచే వారి ఆఫీసులో పుచ్చుకొనబడి ఆ రోజునే సాయంత్రము 4-30 గంటలకు మొదలు కొని హాజరయిన టెండరర్ల సమక్షమున ఆ రోజునే, ఆరోజు తెలుపబడు దరిమిలా దినములయందును తెరవబడును.
ఇతర విషయములు మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసులో 11 గంటల నుంచి సాయంత్రము 5 గంటలవరకు విచారించిన బడియెడలు. టెండరు ఫారములు రుసుము మునిసిపల్ ట్రెజరీలో కట్టి ఆ చెలానా మునిసిపల్ ఇంజనీరుగారికి పంపి టెండర్లు ఫారములను పొందవచ్చును.
గుంటూరు. 14-8-51.
(సం) యస్. అంకన్న,
కమీషనరు, 17-8-51.

పని పేరు		కంటెంజెన్సీలు & యల్.యస్.బిటుమ్సులు పోను ఎస్టిమేటు రు	టెండరు డిపాజిటు రు	టెండరు మొత్తము రు	టెండరు ఫారము ఖరీదు రు
(1) పెక్షన్ 1	గ్రూపు 1 లోని 11 పనులకు	18707/-	840/-	8/-	
(2) ,,	గ్రూపు 2 లోని 9 పనులకు	17384/-	440/-	8/-	
(3) ,,	గ్రూపు 3 లోని 5 పనులకు	13843/-	850/-	8/-	
(4) ,,	గ్రూపు 4 లోని 8 పనులకు	18668/-	470/-	8/-	
(5) పెక్షన్ 2	గ్రూపు 5 లోని 11 పనులకు	14257/-	860/-	8/-	
(6) ,,	గ్రూపు 6 లోని 5 పనులకు	15196/-	880/-	8/-	
(7) ,,	గ్రూపు 7 లోని 9 పనులకు	17477/-	440/-	8/-	
(8) ,,	గ్రూపు 8 లోని 9 పనులకు	17764/-	450/-	8/-	
(9) పెక్షన్ 3	గ్రూపు 9 లోని 11 పనులకు	16062/-	400/-	8/-	
(10) ,,	గ్రూపు 10 లోని 10 పనులకు	15101/-	400/-	8/-	
(11) ,,	గ్రూపు 11 లోని 9 పనులకు	12780/-	820/-	8/-	
(12) పెక్షన్ 4	గ్రూపు 12 లోని 6 పనులకు	15361/-	880/-	8/-	

నోటు :- ఎగ్రిమెంటు యిచ్చే ముందు పై టెండరు డిపాజిటు మొత్తమునకు తగ్గకుండెగను, మొత్తమీద 10% వరకు కోరినచో, సెక్యూరిటీ డిపాజిట్ గూడ కట్టవలెను.

కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి యొక్క
మేల్ మాయిల్ మందు
ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ కుష్ఠరోగ నివారిణి. భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడువార్లకు పునర్ జన్మమిచ్చు అద్భుత సంజీవి.
మేహ రోగ నివారణ నూనె, లేహ్యము.
నల్లమేహ, యెఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమిర్లు, మదమార్యము, కుష్ఠములు, పిత్తకారికము, మూత్రవ్యాధులు, వాతము, గుల్మము, తెలువు, ఉష్ణం, గ్రంధి, కాళ్లచేతులు మంటలు, రక్తలింహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధ దుర్వీధి వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.
నేటివ్ డాక్టర్. కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు,
5/22 మేల్ మాయిల్ P. O., N. A. (Via) KATPADI.

గోపాలం: (వస్త్ర ప్రయాణికునితో) ఎందుచేత మీరు ప్రతి స్టేషనులోను "టి" త్రాగుతుంటారు.
ప్రయాణికుడు: మీరందరు ప్రయాణమునేత అలసిపోతుంటారు. కాని నేను....టి త్రాగి ఉల్లాసముగా యుంటాను. అలసటను పోగొట్టుతుంది. అదుగో! టి అరుగుతున్నవారిని చూడండి. వారికి టి వల్ల కలిగే లాభాలు తెలుసును మీరు ఒక కప్పు తీసుకొని చూడండి.
ఏమిటి! ఈ "టి"! అది ఖర్చు తక్కువగు దేశీయ పానీయము. అది అలసటను పోగొట్టును. సులభముగా తయారు చేయవచ్చును. అన్ని చోట్లా దొరకును. ఒక కప్పు త్రాగితే దాని విలువ మీకే తెలుస్తుంది.
టి
సెంట్రల్ "టి" బోర్డువారివల్ల ప్రచురింపబడినది.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.